

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 359 • పేజీలు : 8 • శనివారం 21 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


# 'పేదల సేవలో' సీఎం



ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం

- ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం
- ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన
- గత ప్రభుత్వానికి.. మాకు తేడా చూడండి
- గతంలో జగన్ పర్యటనలో పరదాలు...
- వైకాపాని భూస్థాపితం చేయాలి
- గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం
- 100 రోజుల పాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీముందుకు వచ్చాను..
- ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకోవాలి
- వంద రోజుల పాలనపై స్థానికులతో చర్చ..
- ప్రతి ఇంటికి లాభం కలగాలి
- అధికారులు తప్పులు చేస్తే వదిలిపెట్టను
- జగన్ లాంటి సీఎంను తాను జన్మలో చూడలేదు
- సిఎం చంద్రబాబు వెల్లడి




ఒంగోలు, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా మిగతా 7లో

# నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి లేదు

- తెలంగాణాలో రుణమాఫీ చేయలేకపోతోంది
- కర్ణాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- తుక్డే..తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు బుద్ధి చెప్పాలి
- రైతులను కష్టాల్లోకి నెట్టేస్తున్న కాంగ్రెస్..
- మహారాష్ట్ర వార్దాలో మోడీ ఘాటు విమర్శలు



7లో




## హీరోయిన్ జెత్వానీ కేసు

### వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ అరెస్ట్



అమరావతి, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):హీరోయిన్ జెత్వానీ కేసులో వైసీపీ నేత కుక్కల విద్యా సాగర్‌ను ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. జెత్వానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదైన తర్వాత ఆయన పరారయ్యారు. తన ఫోన్ స్విచ్చాఫ్ చేసి.. తన స్నేహితుడి ఫోన్ ఉపయోగిస్తున్నారు. ఈ ఫోన్ పై నిఘా పెట్టిన పోలీసులు ఆయన డెహ్రాడూన్‌లో ఉన్నట్లుగా గుర్తించారు. ముంబైకి చెందిన హీరోయిన్ జత్వానీని గత ఫిబ్రవరిలో అరెస్టు చేశారు. తన పొలాన్ని అక్రమంగా అమ్మడానికి ప్రయత్నించిందని మిగతా 7లో

## సీబీఐపై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ,సెప్టెంబరు 20: పశ్చిమ బెంగాల్‌లో 2021 ఎన్నికల తర్వాత చెలరేగిన హింసలపై సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల తర్వాత జరిగన హింసకు సంబంధించిన కేసులను ఆ రాష్ట్రం వెలుపలకు (బెంగాల్ కాకుండా) బదిలీ చేయాలని కోరుతూ కేంద్ర దర్యాప్తు సంస్థ చేసిన అభ్యర్థనపై సర్వోన్నత న్యాయస్థానం మండిపడింది. కాగా ఎన్నికల మిగతా 7లో

## ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా

◆శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి. ◆నివేదిక ఇవ్వాలని కోరని జెపి నడ్డా



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు లు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రం గా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమ గ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మిగతా 7లో



## తెలంగాణ సీఎం రేవంత్‌కు ఊరట

- ఓటుకు నోటు కేసు... బదిలీ కుదరదు
- ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు
- కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు
- ఎసిబికి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం

7లో

## తిరుమల పవిత్రతను దెబ్బతీశారు



7లో

- భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడొద్దు
- తిరుమల లడ్డూపై ఫిర్యాదులు వచ్చాయి
- ల్యాబ్‌లో టెస్ట్ చేయాలని ప్రజలు ఫిర్యాదులు
- తక్కువ ధరకు వచ్చిందని నెయ్యి ఎలా కొంటారు?
- స్వచ్ఛమైన నెయ్యి ఎక్కువ ధర ఉంటుంది
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్



## నివేదిక ఇవ్వండి

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి తక్షణ నివేదికకు ఆదేశించిన సిఎం చంద్రబాబు

భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలు కాపాడతాం...

7లో

## తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ



- కల్తీ జరిగినట్లు తేలడంతో లడ్డూ తయారీలో నిలిపివేసిన ఏఆర్ డెయిరీ నెయ్యి వాడకం
- నెయ్యి సరఫరా కోసం కొత్త కాంట్రాక్టర్స్‌తో టెండర్ ఖరారు
- ఏఆర్ డెయిరీ నెయ్యిలో కల్తీ ఉన్నట్లు తేలింది : టీటీడీ ఈవో శ్యామలరావు

తిరుమల, సెప్టెంబరు 20 (ఆంధ్రపత్రిక): ఏఆర్ డెయిరీ టీటీడీకి సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగినట్లు తేలిందని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో శ్యామలరావు తెలిపారు. శుక్రవారం తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈవో మాట్లాడారు. కల్తీ జరిగినట్లు మిగతా 7లో

## చంద్రబాబువి డైవర్షన్ పాలిటిక్స్

- కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు
- భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమా?
- ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం
- సూపర్ సిక్స్ అమలు చేయలేకే.. తప్పుడు ఆరోపణలు
- మీడియా సమావేశంలో మాజీ సిఎం జగన్ ఆగ్రహం



అమరావతి, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందం టూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ మిగతా 7లో



## ప్రధాని తీరుపై ప్రియాంక అసహనం

మోదీ తన గౌరవాన్ని నిలబెట్టుకోవాలి

ఖర్గేను ప్రధాని మోదీ అగౌరవపరి-చారు

మోదీయో లేఖ రాసి ఉంటే ఉన్నతంగా ఉండేది

సమాధానం నడ్డా రాయటం అవమానం

7లో

## నిజ నిర్ధారణ జరగాలి

- తిరుమల లడ్డూ భక్తుల మనోభావాలకు చెందినది
- వివాదాన్ని కేవలం రాజకీయం చేయాలనుకున్నారా?
- తప్పు జరిగితే దోషులను కఠినంగా శిక్షించాలి: షర్మిల

7లో






7లో

## మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్



## హింసను విడనాడాలి

నక్సలైట్లు లొంగిపోవాలి

హింసాత్మకంగా

ప్రభావితమైన ప్రజల కోసం సంక్షేమ పథకాలకు సన్నాహాలు

కేంద్ర మంత్రి అమిత్ షా

7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మరో ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్య రాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి ఏటా సెప్టెంబర్ 21ని ప్రపంచ శాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తొలి ప్రపంచశాంతి దినాన్ని 1982 సెప్టెంబర్ లో నిర్వహించారు . 2002 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21 వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవ నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగింది. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి , మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరవాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భ వించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించుటలో విఫల మగుటచే దానికి ప్రత్యామ్నాయంగా 1945లో ఐక్యరాజ్య సమితి స్థాపించ బడింది. ప్రతి సభ్య దేశమూ ఐ.రా.స. సాధారణ సభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐ.రా.స. చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐ.రా.స. సభ్యత్వం రావాలంటే ఐ.రా.స. భద్రతా సభ ఆమోదంపై, ఐ.రా.స. సాధారణ సభ తీర్మానం జరగాలి. నియమాల ప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హత కలిగి ఉంటాయి. కాని ఐ.రా.స. ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్య దేశాలకు (బెలారస్, భారత దేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు. అంతే కాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటివిడియో కన్వెన్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్న దేశాలు కూడా, మరి కొన్ని ఐ.రా.స. సభ్య దేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐ.రా.స. సభ్యత్వం కలిగి లేవు. 1945లో ఐ.రా.స. ఏర్పడినప్పుడు 51మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49 దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదా వారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమిం చింది. ఉదాహరణకు సోవియట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది. ప్రస్తుతము 193 దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో ప్రధానంగా 6 అంగాలు ఉన్నాయి. సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా, భద్రతా మండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్ళ కోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. అవి: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుట్టెర్స్. ఐక్యరాజ్య సమితి స్థాపించబడిన అక్టోబరు 24వ తేదీని ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పాటిస్తారు. రెండవ ప్రపంచ యుద్ధం జరుగు తున్న సమయంలోనే 1941 ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు థియోడార్ రూజ్‌వెల్ట్ , బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ అట్లాంటిక్ సముద్రంలో ఒక ఓడలో సమావే శమై కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అట్లాంటిక్ ఛార్టర్ అంటారు. ప్రాదేశిక సమగ్రత కాపాడడం, యుద్ధభయాన్ని తొలగించడం, శాంతిని నెలకొల్పడం, నిరాయుధీ కరణ వంటి ఎనిమిది అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ ఒప్పందమే తరువాత ఐక్య రాజ్య సమితి సిద్ధాంతాలకు మౌలిక సూత్రాలుగా గుర్తింపు పొందినది. తరువాత 1944లో వాషింగ్టన్ లోని డంబార్టన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఐ.రా.స. ప్రకటన పత్రం ముసాయిదాను తయారు చేశారు. 1945 ఫిబ్రవరిలో యాల్టా సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా నేతలు ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని తీర్మానం చేశారు. శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో 1945 ఏప్రిల్ 25నుండి జూన్ 26 వరకు జరిగిన అంతర్జాతీయ సమా వేశంలో 51 దేశాల ప్రతినిధులు పాల్గొని ఐక్య రాజ్య సమితి ఛార్టర్‌పై సంతకాలు చేశారు. 1945 అక్టోబరు 24న న్యూయార్క్ నగరంలో ఐక్య రాజ్య సమితి లాంఛనంగా ప్రారంభమైంది. యుద్ధాలు జరగకుండా చూడటం, అంతర్జాతీయ తగాదాలను శాంతి యుతంగా పరిష్కరించడం, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించే టట్లు చేయడం, సాంఘిక అభివృద్ధి సాధించి, మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని తొలిసారి ప్రవేశ పెట్టాడు. ఐరాస పతాకాన్ని 1947 అక్టోబరు 20న ఆమోదించారు. ఈ పతాకం లేత నీలం, తెలుపు రంగుల్లో ఉంటుంది. పతాకం మధ్యలో ఐరాస చిహ్నా మైన ప్రపంచ పటం రెండు ఆలివ్ కొమ్మల మధ్య ఉంటుంది. ఆలివ్ కొమ్మలు శాంతికి చిహ్నం. ఐరాసకు ఆరు అధికారిక భాషలున్నాయి అవి చైనీస్, ఇంగ్లిష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్. ఐక్యరాజ్య సమితికి 6 ప్రధానాంగాలు ఉన్నాయి... సర్వ ప్రతినిధి సభ, సచివాలయం, ధర్మకర్తృత్వ మండలి, ఆర్థిక, సాంఘిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం (అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవిని నలుగురు భారతీయులు చేపట్టారు. 1.బెనగళ్ నరసింగరావు, 2. కె.నాగేంద్రసింగ్,. రఘునందన్ స్వరూప్ పాఠక్, 4. దల్వీర్ భండారీ (ప్రస్తుతం కొనసాగుతున్నారు.) ఐక్యరాజ్య సమితి స్థాపించిన నాటి నుండి నేటి వరకు 76 సంవత్సరాల కాలంలో ప్రపంచ శాంతికి దోహదం చేసే ఎన్నో కార్యకలాపాలను నిర్వహించింది. ఐతే ప్రపంచాన్ని వణికిస్తున్న తీవ్రవాదాన్ని నివారించడంలో సమితి విఫలం అయ్యింది. ఐక్యరాజ్య సమితిలోని అగ్ర రాజ్యాల ఆధిపత్యం కొనసాగు తుండటం చిన్న దేశాలకు శాపంగా మారుతున్నది. అగ్ర రాజ్యాల చేతిలో ఉన్న ఐరాస తన లక్ష్యాలను నెరవేర్చలేక పోతున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ఐరాస బలహీన పడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. 76 ఏళ్ళ పాటు ప్రపంచ శాంతికి అవిరళమైన కృషి చేసిన ఐరాస మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూడాలి. ఆ దిశగా కృషి చేస్తూ, మానవాళిని కాపాడ గలదని మనసారా ఆశిద్దాం.

# సాంఘిక దురాచారాలపై ఎక్కుపెట్టిన అస్త్రం గురజాడ



ఆధునిక దృక్పథాన్ని తన రచనల ద్వారా అందించిన రచయితగా గురజాడ ఈనాటికీ తన గొప్పదనాన్ని చాటుకుంటూనే ఉన్నారు. ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి, పాశ్చాత్య సాహిత్యంతో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడది. 20వ శతాబ్దం తొలి రోజుల్లో వ్యావహారిక తెలుగు భాషోద్యమంలో గిడుగు రామమూర్తితో కలిసి ఆయన చేసిన పోరాటం, పలు పత్రికలు, సభలు, సమావేశాల్లో ఆయన చేసిన ప్రసంగాలు జన బాహుళ్యం ప్రశంసలకు పాత్రమైంది. అలాగే, గిడుగు రామమూర్తి వాదనా బలం ఒకవైపు, గురజాడ వ్యావహారిక భాషా శైలి మరొకవైపు అప్పట్లో వ్యావహారిక భాషోద్యమానికి ఎంతో గొప్ప పునాదులు వేసాయి. నిర్దిష్టమైన ఒక చారిత్రక దశలోని ఒక వర్గపు జీవితాన్ని నిశితమైన విమర్శతో, విశాలమైన కాన్వాస్‌పై చిత్రించిన రచనగా ఆయన రాసిన 'కన్యాశుల్కం' ప్రాచుర్యాన్ని పొందింది. నాటకంగానూ, సినిమాగానూ దృశ్యమాధ్యమంలోకి కూడా రావటంతో జనానికి మరింత చేరువైంది. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యంలో పుట్టిపెరిగిన వ్యక్తిగా, ఆ కుటుంబాల్లోని స్త్రీల దయనీయ స్థితిపై సహానుభూతిని చూపటం గురజాడకు సహజమైన పరిణామం. అతి బాల్య వివాహాలూ, నిర్బంధ వైధవ్యాలూ, అతి కఠినమైన నైతిక చట్రాలూ, ఆర్థిక పరాధీనతలతో నలిగిపోతున్న స్త్రీలకు మద్దతుగా నిలవటాన్ని తన ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యాశుల్కం. గురజాడ రచనల్లోని కమలిని, కన్యక, పూర్ణమ్మ, నాంచారమ్మ, వెంకమ్మ, మీనాక్షి, బుచ్చమ్మ లాంటి స్త్రీ పాత్రలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పితృస్వామిక ఆధిపత్యాన్ని నిరసించినవే. ఇక మధురవాణి, సరళ అయితే గురజాడ విమర్శ నాత్మక దృక్పథానికి ప్రతిధులే. అహంకారులుగా, అవినీతిపరులుగా, మోసకారులుగా తీవ్ర విమర్శకు గురైన పాత్రలన్నీ అగ్రవర్ణ పురుషులవి మాత్రమే. గురజాడ సాహిత్యం మొత్తాన్నీ వెదికి చూసినా ఏ ఒక్క స్త్రీ పాత్ర మీద గానీ, పీడిత కులాల పాత్రపై గానీ చిన్నచూపు కనబడదు. "స్త్రీల కన్నీటి గాథలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవటం కూడా ఓ ప్రధాన కారణమే" అని గుర్తించిన గురజాడ, పీడిత కులాల జీవితాల్లో కూడా ఆ సమస్య కున్న ప్రాధాన్యాన్ని గమనించారు. ఆర్థిక స్వావలంబనను కల్పించే ఆధునిక విద్యను వారందరికీ అందించాలని ఆశించారు. అందుకు పనికొచ్చే విద్యా ప్రణాళిక గురించి ఆలోచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా ఎస్ రాయవరంలో తన మేనమామ ఇంట్లో 21 సెప్టెంబర్ 1862లో వెంకట రామదాసు కౌసల్యమ్మ దంపతులకు గురజాడ అప్పారావు జన్మించారు. ఆయన తండ్రి అప్పటి విజయనగర సంస్థానంలో రెవెన్యూ సూపర్ వైజర్‌గాను అలాగే ఖిలాదారు గాను కొన్నాళ్ళు పనిచేశారు.. పదవ ఏట వరకు చీపురుపల్లిలో చదువుకున్నారు. తండ్రి మరణాంతరం విజయనగరానికి వచ్చి, తన ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా కొన్నాళ్ల పాటు వారాలు చేసుకుని చదువు కొనసాగించారు. అప్పటి ఎం ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర శాస్త్రి గురజాడ మంచితనాన్ని చూసి చేరదీసి ఆదుకున్నారు. 1882లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన గురజాడ ఆపై 1884లో ఎఫ్. ఏ. పూర్తి చేసారు. ఆ తరువాత బీఏ చదువుతూ ఎం ఆర్ హైస్కూల్ టీచరుగా పనిచేశారు. అప్పటి ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి , గురజాడ సహాధ్యాయి. ఇద్దరూ మంచి ప్రాణస్నేహితులు కూడా. 1885 లో అప్పల నరసమ్మని వివాహం చేసుకున్నారు. 1887లో మొదటి కుమార్తె ఓలేటి లక్ష్మి నరసమ్మ, 1890లో కుమారుడు వెంకట రామదాసు, అలానే 1902లో పులిగడ్డ కొండయ్యమ్మలు వారికి జన్మించారు. అప్పటి విజయనగర సంస్థానం పూసపాటి గజపతిరాజులతో మంచి సంబంధాలు కలిగిన గురజాడ 1887లో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ సభలో ప్రసంగించారు. 1889లో ఆనంద గజపతుల డిబేటింగ్ క్లబ్‌కి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గురజాడ అనంతరం తమ్ముడు శ్యామల రావుతో కలిసి ఆంగ్లంలో పలు పద్యాలు కూడా రాశారు. 1891లో విజయనగర సంస్థానంలో శాసన పరిశోధకునిగా నియమితులైన ఆయన, 1897లో మహారాజ ఆనంద గజపతి మరణించడంతో అప్పటి రీవా మహారాణి అప్పల కొంగ మాంబ కు వ్యక్తిగత కార్యదర్శిగా కూడా నియమితులయ్యారు. .అనం తరం గిడుగు రామమూర్తితో కలిసి తెలుగు వాడుక భాషకు మరింత ప్రాచుర్యం అందించేందుకు కన్యాశుల్కం నాటకాన్ని 1890లో వాడుక భాషలో రచించి వేశ్య వృత్తి అలానే సామజిక దురాగతాలపై విమర్శనాస్త్రంగా దానిని సంధించి అందరి మన్ననలు పొందారు. 1910లో గురజాడ రాసిన దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గీతం అందరి ప్రశంసలు అందుకుంది. అనంతరం 1911లో మద్రాసు విశ్వవిద్యాలయ బోర్డు ఆఫ్ స్టడీస్ లో నియమితులయిన గురజాడ ఆపై తన స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్యపరిషత్తుని స్థాపించారు. భాషా సాహిత్యాల మీద ఆయనకు స్పష్టమైన ఆలోచనలున్నాయి. సామాన్య ప్రజలను విద్యకు దూరంచేసే భాషా, వ్యాకరణ నియమాల స్థానంలో మాండలికాలతో సహా, సరళమైన భాషా ప్రయోగాలను అమలు చేయాలనే డిమాండ్‌తో ఆయన ఆచరణాత్మకంగా కృషి చేశారు. సంఘ బహిష్కృతమైన మధురవాణి, సరళలను ప్రధాన పాత్రలుగా సృష్టించారు. మర్యాదస్తుల సమాజంపై వారితో తీవ్ర విమర్శలు చేయించారు. దేవుడు, కులం, మతం వంటి విషయాల చుట్టూ సంప్రదాయ సమాజం నిర్మించిన కట్టుబాట్ల ను చెదరగొట్టి ఆయన ఎన్నో పాత్రలను సృష్టించారు. దేశమంతా ఐక్యంగా నిలబడాలని ప్రబోధించారు. 1913లో పదవీ విరమణ చేసిన అప్పారావు, అప్పటి నుండి అనారోగ్యం తో బాధపడ్డారు. అయితే అదే సమయంలో ఆయనను మద్రాసు విశ్వవిద్యాలయం వారు ఫెలో బిరుదుతో గౌరవించారు. అనంతర కాలంలో ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించడంతో చివరికి తన 53వ ఏట 1915, నవంబర్ 30న ఆయన తుది శ్వాస విడిచారు. గురజాడ నేడు మధ్య లేనప్పటికీ, వాడుక భాష కోసం ఆయన చేసిన కృషి, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ఆయన పడ్డ తపన తద్వారా దక్కించుకున్న కీర్తి ఎన్నటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

– దాసరి దుర్గా ప్రసాద్

# అవగాహనతో అల్జీమర్స్ అదుపు



ప్రపంచ మానవాళిని పీడిస్తున్న అనారోగ్య సమస్యల్లో "అల్జిమర్స్" వ్యాధి ప్రమాదకరమైంది .వైద్యశాస్త్రానికి గొప్ప సవాల్ గా పరిణమించింది. అల్జీమర్స్ వ్యాధి అనేది చిత్తవైకల్యం యొక్క రూపం ఇది వ్యక్తి యొక్క మెదడు జ్ఞాపకశక్తి ఆలోచనలను ప్రభావితం చేస్తుంది. ఇది నాడీ సంబంధిత వ్యాధి. ఈ వ్యాధిని ప్రారంభంలో గుర్తించకపోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధికి గురై అనేకమంది మృత్యువాత పడుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా అల్జీమర్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా అల్జీమర్స్ వ్యాధికిగురైన వారు 2.4 కోట్ల మంది ఉన్నారని అంచనా. 2050 నాటికి ఈ వ్యాధితో బాధపడే వారి సంఖ్య 13.5 కోట్లకు పెరిగే ప్రమాదం ఉందని ఆరోగ్య అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో ఎక్కువ 60 ఏళ్ల వయసు పైబడిన వారేనని తేలింది . యుక్త వయసులో 40 నుండి 50 ఏళ్ల వయసు వారు కూడా అల్జీమర్స్ వ్యాధి లక్షలనాలతో జీవిస్తున్నారని అంచనాలుతెలుపుతున్నాయి. అల్జీమర్స్ ఒక న్యూరాలజికల్ డిజార్డర్ మరియు మెదడు సంకోచం సెల్స్ డై వంటి సమస్యలకు కారణం అవుతుంది. పరిష్కార ఇతర ఆలోచన సామర్థ్యాలు కోల్పోవడం జరుగుతుంది .ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యాధి వల్ల అమెరికాలో ఏడవ మరణానికి దారి తీసే వ్యాధిగా గుర్తించినట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి 65 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్నవారుఅల్జీమర్స్ వ్యాధితో మరణిస్తున్నారు.ఈ వ్యాధి 65 సంవత్సరాలు వృద్ధులకు ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధన ప్రకారం ఈ వ్యాధి 30 లేదా 40 ఏళ్ల లోపు వయసు వారిని కూడా ప్రభావితం చేస్తుంది. 65 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 9 మందిలో ఒకరు వ్యాధికి గురి అయ్యే అవకాశం ఉందని తాజాగా అధ్యయనాలు తెలుపుతున్నాయి 60 ఏళ్ల వయసు వారిలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. కేవలం వృద్ధులకు మాత్రమే పమితం కాలేదు 40, 50 ఏళ్ళ మధ్య వయసులో వారిలో కనిపించే దాన్ని మతిమరుపు గాను లేక ఒత్తిడిగాను మానసిక కుంగుబాటుగా గుర్తిస్తున్నారు. మహిళల్లో ఈవ్యాధిని మొనొఫాజ్ లక్షణాలతో భావిస్తున్నారు. వయసు పైబడిన వారికి జ్ఞాపకశక్తి తగ్గడం ఈ వ్యాధి ముదిరితే ఆలోచించడం తినడం' మాట్లాడటం వ్యక్తి సాధారణసహజ సామర్థ్యాలు కోల్పోతారు. వయసు పైబడిన వారిలో కొందరిలో అనివార్యంగా వస్తున్న వ్యాధి అల్జీమర్స్ ఈ వ్యాధిని గుర్తించడానికి 10 సంవత్సరాలు పట్టవచ్చు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ అల్జీమర్స్ డేను ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుంది.ప్రపంచ అల్జీమర్స్ డే 2024 థీమ్ చిత్తవైకల్యంపై చర్యలు తీసుకోవడానికి సమయం అల్జీమర్స్ పై చర్య తీసుకోవడానికి సమయం. నెవర్ టూఎర్లీ టూ నెవర్ర్ టు లేట్ వ్యాధి ప్రమాదాన్ని త్వరగా కనుగొనడం. వ్యాధి ప్రమాదాలను అడ్డుకోవడం. నిరోధాన్ని నొక్కి చెప్పడం. చిత్త వైకల్యం మీద అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించడం. ఆల్జీమర్స్ వ్యాధికి కారణాలు లక్షణాలు వాటి తీవ్రత పట్ల అవగాహన కలిగిస్తుంది.అల్జీమర్స్ వ్యాధిని అదుపులో ఉంచడానికి సదస్సులు సమావేశాలు నిర్వహించి చైతన్యం కలిగిస్తుంది. మొదటిసారిగా 1906లో జర్మన్ సైకియాట్రిస్ట్ న్యూరో పతాలోజిస్ట్ డాక్టర్ అల్జీమర్స్ అల్జీమర్స్ వ్యాధిని కనుగొన్నాడు. అసాధారణ మానసిక వ్యాధితో మరణించిన మహిళ మెదడుకణజాలంలో మార్పులు గమనించడం జరిగింది. 2012 లో మొదటిసారి ప్రపంచ అల్జీమర్స్ డే నిర్వహించడం జరిగింది. వాస్తవానికి సెప్టెంబర్ మాసాన్ని అల్జీమర్స్ మాసంగాపిలుస్తారు.అల్జీమర్స్‌వ్యాధికిచికిత్స లేదు. తాత్కాలికంగా వ్యాధి తీవ్రతను లక్షణాలను తగ్గించే ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. అల్జీమర్స్ రోజున అల్జీమర్స్ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను 'సదస్సులు నిర్వహిస్తుంది. అల్జీమర్స్ గుర్తింపుబి అదుపు అల్జీమర్స్ వ్యాధిని ప్రారంభంలో గుర్తించి మందులు వాడాలి. కుటుంబ సభ్యుల సహకారం వల్ల అల్జీమర్స్ వ్యాధి పెరగటాన్ని జీవన నాణ్యత దిగజారి పోవటాన్నిఅదుపుచేయవచ్చు. సప్లమెంట్స్ వ్యాధి నివారణ విటమిన్స్ 'బి 'సి 'ఇ'ఫోలేట్ వంటి సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలి. పోషకాలతో కూడిన సప్లిమెంట్లు ఫలాలు ఆహారం వృద్ధులకు ఇవ్వడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉంచవచ్చు. సప్లిమెంట్స్ వాడకం ద్వారా అల్జీమర్స్ నిరోధించడం సాధ్యం కాదు. కాని దాని తీవ్రతను తగ్గించవచ్చు. సులభమైన వ్యాయామాలు టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రైన్ ఆక్టివేట్ ఎక్సర్సైజ్ చేయడం ద్వారా అల్జీమర్స్ రాకుం డా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. జాగ్రత్తలు యుక్త వయసులో ఉన్నప్పుడు సమతుల ఆహారం తీసుకోవడం. క్రమం తప్ప కుండా వ్యాయామం చేయడం. యోగ 'ధ్యానం చేయడం. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం. ఆల్కహాల్ ' స్మోకింగ్ కు దూరంగా ఉండటం. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం. అల్జీమర్స్ వ్యాధిపై చైతన్యం పెరిగింది ఆధునిక కాలంలో ఎక్కువ మందికి రావడంతో ఆధునిక కాలంలో దీనికి చికిత్స అందు బాటులోకి రాలేదు. టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రెయిన్ ఆక్టివేషన్ ఎక్సర్సైజ్ లాంటివి చేయడం చిట్కాలు చికిత్సలు ప్రచారంలో ఉన్నాయి. టంగ్ ఎక్సర్సైజ్ వల్ల బ్రేన్ ఆక్టివేషన్ వల్ల అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడడం .అంతేకాకుండా ఒకవేళ వ్యాధి వచ్చిన ముధరకుండా అదుపు చేయవచ్చు. అద్దం ముందు నాలుక ఎక్సర్సైజ్ వ్యక్తి ఉదయం లేవగానే అద్దం ముందు నిలబడి నాలుకను నోటి నుంచి బయటకు పెట్టి కుడి వైపుకు ఎడమ వైపుకు సాగదీయాలి. రోజు కనీసం 10 సార్లు చేస్తే మెదడులోని ప్రధాన భాగాలు ప్రేరేతమై అల్జీమర్స్ రాకుండా ఉంటుందని ఒక అంచనా. గుంజీలు(బస్కీలు) తీయడం 'బ్రెయిన్ యోగచేయడం వల్ల మెదడు యాక్టివేట్ అవుతంది. మెదడు చైతన్యవంతమై వ్యక్తి మేధస్సు మెరుగుపడుతుంది. వ్యాయామం సంతులిత ఆహారం క్రమం తప్పకుండా వ్యాయా మం చేయడం. సంతులిత ఆహారం 'శరీర బరువు తగ్గించు కోవడం. ధూమపానానికి' మద్యపానానికి దూరంగా ఉండడం. మెరుగైన జీవన శైలి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ ఆరోగ్యకరమైన జీవన విధానం .మెదడును ఆరోగ్యంగా ఉంచడానికి దోహదపడుతుంది. చెక్కర వ్యాధి బి'పి పి అదుపులో ఉంచుకోవడం .చురుకైన సామాజిక సంబంధాలు కొనసా గించడం వల్ల మెదడు నాడీ కణాల మధ్య సంబంధాలు బలపడి మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఇది వ్యక్తి ఆలోచన శక్తి దెబ్బతినకుండా ఉండడానికి దోహదంచ దుతుంది. పౌర సమా జం 'వైద్యులు' ఆరోగ్య శాఖ' స్వచ్ఛంద సంస్థలు సామాజిక 'సాంస్కృతిక సంస్థలు' ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్ 'మీడియా' సోషల్ మీడియా అల్జీమర్స్ వ్యాధిని అదుపులో ఉంచడానికి ఆరోగ్యకర జీవన విధానం. మెరుగైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ. ఆందోళన రహిత మెరుగైన సామాజిక సంబంధాల బలోపేతంతో అహ్లాద కర సమాజ నిర్మాణంతో ప్రజలు ప్రభుత్వం అల్జీమర్స్ వ్యాధి రహిత సమాజ స్థాపనకు పునర అంకితం కావాలి.

–నేదునూరి కనకయ్య

# పితృదేవతా ప్రీతికరం-మహాల



తెలుగు నెలలలో భాద్రపద మాసానికి ఒక ప్రత్యేకత ఉంది. మొదటి పది హేను రోజులూ దైవారాధనకూ, తర్వాతి పదిహేను రోజులూ పితృదేవతారాధనకూ విశిష్టమైనవిగా చెప్పబడ్డాయి. షోడశ గౌరీ వ్రతం, వినాయక చవితి, ఋషిపంచమి, సూర్య షష్ఠి, లలితా సప్తమి, రాధాష్టమి, పరివర్తన ఏకాదశి, వామన జయంతి, అనంత పద్మనాభ స్వామి వ్రతం... ఇలా ఈ నెలలోని శుక్ల పక్షం యావత్తూ దాదాపు ప్రతిరోజూ ఏవో పండగలు, నోములు , వ్రతాలతో గడిచి పోతుంది. ఈ నెలలోని కృష్ణ పక్షం 'మహాలయపక్షం' లేదా 'పితృ పక్షం' పేరుతో పితృదేవతలను సంతృప్తి పరచడానికి ప్రత్యేకించబడింది. మహాలయం అంటే గొప్ప ప్రళయం లేదా వినాశనం అని అర్థం. సృష్టి అంతమయ్యేదాకా నిలిచి ఉండే కాలం అని కూడా అర్థం చెప్పుకోవచ్చు. మన జీవితం సాఫీగా సాగిపోవాలంటే అందుకు దేవతానుగ్రహంతో బాటు పితృదేవతల అనుగ్రహం కూడా అవసరం. కాబట్టి దేవతలను ఎంత భక్తి శ్రద్ధలతో పూజిస్తా మో పితృదేవతలను కూడా అలాగే ఆ రాధించాలి. పితృదేవతలు అంటే మన వంశంలో ముందు తరాలలో జీవించి, తమ వారసత్వాన్ని మనకందించి, మరణించిన మన పెద్దలు. వారిని స్మరి స్తూ ప్రతి ఏటా ఈ మహాలయ పక్షాల సమయంలో తర్పణాలు వదలడం, శ్రా ద్ధ కర్మలు చేయడం, పిండ ప్రదానాలు, దాన ధర్మాలు చేయడం వల్ల పితరుల కు సద్గతులు, మనకు శుభ ఫలితాలు కలుగుతాయని పురాణాలు చెబుతు న్నాయి. పితృదేవతలు ఆషాఢ మాసంలోని కృష్ణ పక్షం నుండి అయిదు పక్షాల పాటు తమ వంశీకుల నుండి అన్న పానాదులు ఆశిస్తారనీ, మహాలయ పక్షాలలో వారు కాకుల రూపంలో భూలో కంలో సంచరిస్తారనీ, తమ ఆకలిదప్పు ల తాపాన్ని ఉపశమింప చేసుకోడానికి ఎదురు చూస్తారనీ స్కాంద పురాణం చెబుతున్నది. వారికి ఆ తాపోపశమనము కలిగించడానికి భక్తి శ్రద్ధలతో ఈ పక్షం రోజులలో శ్రాద్ధ క్రియ నిర్వహించాలి. తండ్రి మరణించిన వారికే ఈ శ్రాద్ధ కర్మ చేయడానికి అర్హత ఉంటుంది. ఈ 2024 వ సంవత్సరంలో సెప్టెంబర్ 18 వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు మహాలయ పక్షం ఉన్నది. మహాలయ పక్షంలో ప్రతి రోజూ కానీ, ఏదైనా ఒక రోజు (పెద్దలు మరణిం చిన తిథి ఉన్న రోజు శ్రేష్ఠము) కానీ, లేదా చివరి రోజైన మహాలయ అమావా స్యనాడు కానీ తప్పక తమ పూర్వీకు లందరికీ మహాలయ శ్రాద్ధం నిర్వహిం చాలి. ఈ మహాలయ పక్షాల సమయ ములో ఎటువంటి శుభ కార్యాలూ చే యరాదు. తన మరణానంతరం దేవతల అ నుమతితో దానశీలియైన కర్ణుడు భూ లోకానికి తిరిగి వచ్చి, తన పితరుల పేరిట శ్రాద్ధ క్రియలు, తిల తర్పణాలు, దానధర్మాలూ చేసి, స్వర్గానికి తిరిగి వెళ్ళిన ఈ 15 రోజులకూ మహాలయ పక్ష మనే పేరు వచ్చింద ని ఒక పురాణ గాథ జన బాహుళ్యంలో ప్రచారంలో ఉంది. పితృదోషంతో బాధలు పడుతున్న వారు మహాలయంలో పితరులను తృప్తి పరచడం ద్వారా ఆ దోషం నుండి వి ముక్తులు అవుతారని శాస్త్రం చెబుతు న్నది. తల్లి లేదా తండ్రి మరణించిన తిథి నాడు కుమారుడు శ్రాద్ధకర్మ నిర్వర్తిం చడం మన సంప్ర దాయం. తల్లిదండ్రు లతో పాటు తనవైపు, తన భార్యవైపు మరణించిన పూర్వీకులందరికీ, గురువులకు, స్నేహితులకు, సన్న్యాసులకు, సంతానం లేక శ్రాద్ధకర్మలకు కూడా నోచుకో నివారికి కూడా మహాలయాలలో సామూహికం గా శ్రాద్ధకర్మ చేయడం ద్వారా వారికి సద్గతులను కలిగించే అవకాశాన్ని ఈ మ హాలయ పక్షం మనకు ప్రసాదిస్తూ ఉంది. తద్వారా పితౄణాన్ని కొంతవరకైనా తీర్చుకొనే ప్రయత్నం చేస్తూ మనం మన పితృదేవతల శుభాశీస్సులను అందుకోగలం.

–గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

# ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు మెరుగైన సేవలకే చర్యలు





**నూజివీడు సెప్టెంబర్, 20 (ఆంధ్రపత్రిక ):** నూజివీడు ట్రిబుల్ ఐటీ లోని విద్యార్థులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ కార్యదర్శి మరియు రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమీషనర్ డా. పోలా భాస్కర్ ట్రిబుల్ ఐటీ అధికారులను ఆదేశించారు. నూజివీడు ట్రిబుల్ ఐటీ లో విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్న కారణంగా గత రెండు నెలలుగా విద్యార్థులు అనారోగ్యం బారిన పడడం,విద్యార్థుల ఫిర్యాదుపై జిల్లా అధికారులు ట్రిబుల్ ఐటీ లో ఆహారం, ఇతర సౌకర్యాలు పరిశీలనా, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆకస్మిక తనిఖీ చేసి ఆహారం నాణ్యత లేదని నిర్ధారించడం పై రాష్ట్ర ట్రిబుల్ ఐటీ సమావేశపు హాలులో శుక్రవారం ట్రిబుల్ ఐటీ అధికారులు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పోలా భాస్కర్ సమీక్షించారు. ఈ సందర్భంగా డా. పోలా భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల నూజివీడు ట్రిబుల్ ఐటీ లో జరుగుతున్నా పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ట్రిబుల్ ఐటీ ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ట్రిబుల్ ఐటీ లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మెస్ కాంట్రాక్టర్ ను మార్చి కొత్తగా టెండర్లు పిలవాలన్నారు. మెస్ కాంట్రాక్టర్ ఎంపిక నిమిత్తం కమిటీ నియమించి, ప్రభుత్వ నిబంధనలు పూర్తిగాఅమలు చేసేవారికే కాంట్రాక్టు అప్పగించాలన్నారు. కొత్త కాంట్రాక్టర్ తప్పనిసరిగా నాణ్యమైన ఆహార సరుకులు వినియోగించేలా పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆహార తయారీ కిచెన్, డైనింగ్ హాల్స్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

ఆహార నాణ్యతను, పారిశుద్ధ్యాన్ని పర్యవే క్షించేందుకు కమిటీలు ఏర్పాటుచేయాలని, కమిటి లో పౌష్టికాహార నిపుణులు, ట్రిబుల్ ఐటీ అధికారు లు, విద్యార్థుల ప్రతినిధులు,తదితరులు సభ్యులుగా ఉండాలని, కమిటీ ప్రతీ వారం సమీక్షించుకుని విద్యార్థులకు మెరుగైన సేవలందించే దిశగా పనిచేయాలన్నారు. ట్రిబుల్ ఐటీ లో సిసి కెమెరాలు పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ సందర్భంగా మెస్ కాంట్రాక్టర్ల ఎంపిక, విద్యార్థులకు సౌకర్యాలు కల్పన, తదితర అంశాలపై ట్రిబుల్ ఐటీ అధికారులకు డా. పోలా భాస్కర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ రామ్మోహన్ రావు , నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, ట్రిబుల్ ఐటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఎమ్ . విజయకుమార్, రిజిస్ట్రార్ ఎస్. అమరేంద్రకుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బండి ప్రసాద్, ఇంచార్జి తహసీల్దార్ సుబ్బారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఆశీస్సులతో అఖండ విజయ పాలన



**నూజివీడు, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక ):** ప్రజల మంచిని ఆకాంక్షించి ప్రజా ఆశీస్సులతో అఖండ విజయం సాధించిన కూటమి మన మంచి ప్రభుత్వం ఏర్పరచి 100 రోజుల్లోనే ప్రధానమైనటువంటి హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవ్వతాతల పెన్షన్లను 4 వేలకు పెంచుతానని ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల్లో బకాయిలతో కలిపి మొత్తం పింఛను ఇస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమల్లోకి తీసుకువచ్చి అవ్వ తాతల రుణాన్ని తీర్చుకున్నాడు అన్నారు అదే సందర్భంలో ప్రజల ఆస్తి హక్కును సైతం ప్రశ్నార్థకం చేసిన జగన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తుల రక్షణకు చంద్రన్న చర్యలు చేపట్టిన విషయం అందరికీ తెలుసన్నారు ప్రజల కష్టాలలో ఆప్పుడిలా ఎలా చంద్రన్న నిలబడగలడో గతంలో హుదూద్ తుఫాన్ లో ను మొన్న విజయవాడ వరదల్లోనూ ప్రజల రక్షణకు చేసిన చర్యలు కళ్ళకు కట్టేలా చూపాయన్నారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలుపరిచిన అన్న క్యాంటీన్లను గత వైసిపి ప్రభుత్వం రద్దు చేయగా నేడు చంద్రన్న బాధ్యతలు స్వీకరించిన అనంతరం వాటిని తిరిగి తెరచి పేదలకు ఐదు రూపాయలకే అన్నాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాడు అన్నారు పేదలకు పట్టెడన్నం పెట్టలేని జగన్ రెడ్డి,గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ లతో ఎటువంటి చెత్త పనులు చేసిందో ఒక్కొక్కటి వెలుగులోకి వస్తుంటే నమ్మశక్యం కాని పరిస్థితి ఎదుర్కొంటోందని చివరికి దైవ సేవలోనూ నాసిరకపు ఆహార పదార్థాలను వినియోగించారంటే చివరికి జగన్ కు దేవుడంటే కూడా భయం లేదని అర్థమవుతుందన్నారు ఉగాది రోజున దైవదర్శనానికి వెళ్లవలసిన జగన్ తన ఇంటి వద్ద దేవాలయాన్ని సెట్టింగ్ రూపంలో ఏర్పాటు చేయించాడని ఆ ఫలితం ఎలా ఉందో ప్రజలు ఇప్పుడు చూస్తున్నారన్నారు దైవ కార్యక్రమాలలో చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదని ఈ సందర్భంగా ముద్దరబోయిన అన్నారు.

## క్రీడలు మానసికోల్లాసం పెంపోందిస్తాయి



**నూజివీడు సెప్టెంబర్ 20(ఆంధ్రపత్రిక ):** నూజివీడు నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ముసునూరు, ఆగిరిపల్లి, నూజివీడు ,చాట్రాయి మండల బాలుర క్రీడాకారులు కబడ్డీ ,ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్ అండర్ 14 అండర్ 17 విభాగంలో యస్ ఆర్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నూజివీడులో ప్రధానోపాధ్యాయుని హేమలత గారు, ముఖ్య అతిథిగా నూజివీడు ఉపవిద్యాశాఖాధికారి సేవియా, ,కమిటీ ఛైర్మన్ లక్ష్మి పాల్గొన్నారు. ఉపవిద్యాశాఖాధికారి మాట్లాడుతూ క్రీడలు వలన ఆరోగ్యంగా ఉంటారని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించవచ్చునని తెలిపారు.. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

ప్రధానోపాధ్యాయని మాట్లాడుతూ ఆటలుకు మా స్కూల్ కేటాయించడం ఆనందదాయకమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమని తెలిపారు. బ్యాడ్మింటన్ కోర్టును ఉపవిద్యాశాఖాధికారి, ఖోఖో కోర్టును ప్రధానోపాధ్యాయులు, వాలీబాల్ కోర్టును కమిటీ ఛైర్మన్ ,కబడ్డీ కోర్టును సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుని స్వప్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అన్నామణి, లక్ష్మి ,వనజ ,నాగరాజు, రవీంద్ర, స్వప్న, సాయికృష్ణ, సుకుమార్, రాణి ,ఆరతి, సరళ, ఆలీ ఖాన్, నాగేశ్వరరావు, ప్రమీల, శివనాగేంద్రం హర్ష రాజేంద్రప్రసాద్, హేమ, సుధాకర్, సతీష్ ,ప్రభాకర్, సుగుణరావు ,విజయ్, నాగమణి, పుల్లారావు, అర్జున్ పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు మంచి ప్రజాదరణ

### బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్




**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) :** బిజెపి సభ్యత్వ నమోదుకు మంచి ప్రజాదరణ లభిస్తోందని, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పట్ల ప్రజలు మంచి అభిప్రాయాలు వెల్లడిస్తున్నారని బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సభ్యత్వ నమోదు కో ఇన్చార్జి పొరుగింటి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల రమేష్ , నియోజకవర్గ కన్వీనర్ సీతారామయ్య జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లఅబ్బాయి నందిగామ నియోజకవర్గ బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేసి స్థానిక నియోజకవర్గ నాయకులను కలిసి పర్యవేక్షించి సభ్యత్వ నమోదు సంఖ్య పెరగటానికి సూచనలు అందించారు. అలాగే జగ్గయ్యపేటలో జరిగిన సభ్యత్వ నమోదులో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , సభ్యత్వ నమోదు కో ఇన్చార్జి పొరుగింటి నరసింహారావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాదల రమేష్ గారు , అన్నేపాగ శ్రీకాంత్, నియోజకవర్గ సీనియర్ నాయకులు రాంబాబు, జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లఅబ్బాయి జగ్గయ్యపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ మెస్, కిచెన్ పరిశీలించిన రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమీషనర్ డా. పోలా భాస్కర్





**నూజివీడు, సెప్టెంబర్, 20(ఆంధ్రపత్రిక ):** నూజివీడు ట్రిబుల్ ఐటీ లోని విద్యార్థుల మెస్, కిచెన్, డైనింగ్ హాళ్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ కార్యదర్శి మరియు రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమీషనర్ డా. పోలా భాస్కర్ పరిశీలించారు.

ముందుగా 1వ నెంబర్ మెస్ ని పరిశీలించి, అక్కడ ఆహార పదార్థాలు నాణ్యతను పరిశీలించారు. మెస్ భోజనం చేస్తున్న విద్యార్థులను కలిసి భోజనం నాణ్యత, వారి సమస్యలను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికల మెస్ ను పరిశీలించి భోజనం నాణ్యత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ లో ఆహార తయారీ విధానాన్ని, పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆహార తయారీకి వినియోగించే సరుకుల నాణ్యతను కమీషనర్ పరిశీలించారు.

కమీషనర్ వెంట జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ రామ్మోహన్ రావు,, నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, ట్రిబుల్ ఐటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఎమ్ . విజయకుమార్, రిజిస్ట్రార్ ఎస్. అమరేంద్రకుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బండి ప్రసాద్, ఇంచార్జి తహసీల్దార్ సుబ్బారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వంద రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చిన ప్రజా సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని )



**కలిదిండి, సెప్టెంబర్, 20(ఆంధ్రపత్రిక ):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం వెంకటాపురం గ్రామంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయం గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని స్థాని క గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు అన్నారు.ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం స్థానిక మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం ప్రారంభించగా ముఖ్య అతిథిగా మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి ( నాని) ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి డోర్ టు డోర్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ వంద రోజులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాల నలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్4000 రూపా యలు, వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు, పెరాలిసిస్ పెన్షన్ 15000 రూపాయలు, కూటమి ప్రభుత్వం ఇస్తుందని లక్షలాది మంది పేదలు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ, ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటిఅనేక సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం,ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయనిప్రజల కోసమే నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. అలాగే జయహో బీసీ కార్యక్రమంలో ఇచ్చిన హామీలు మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్ 33%కోసం క్యాబినెట్ తీర్మానంచేసి , బీసీల పట్ల చంద్రబాబు కి ఉన్న చిత్తశుద్ధి అని, అలాగే మద్యం పాలసీలో పది శాతం షాపులు గీత కార్మికులకు కేటాయించడం అద్భుతం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ మార్కె ట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని ) స్థానిక గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు( బెనర్జీ) మారగాని కృష్ణ,పరస వెంకన్న బాబు, కట్ట నాగబాబు, సానబోయిన విష్ణుమూర్తి, వేములవాడ రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కురెళ్ళ ఏడుకొండలు, లేళ్ల సుబ్బారావు,దేసి నాగబాబు, మరియు గ్రామ సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం: నారా లోకేష్



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) :** జర్నలిస్టుల సమస్యలపై తనకు అవగాహన ఉందని, తప్పనిసరిగా వాటిని పరిష్కరిస్తామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ పి ఎమ్ పి ఏ) రాష్ట్ర నాయకులకు హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలతో పాటుగా వార్షిక ఆదాయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం లోనే సంతోషాన్ని వెతుక్కుంటున్న మీడియా ప్రతి నిధుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు రాయితీ రాష్ట్రస్థాయిలోనే జీవో ఇచ్చి పునరుద్దించవలసిందిగా వారు మంత్రి లోకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నె సోమేశ్వరరావు, ఇస్కా రాజేష్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మరకాల గోపి, సెక్రటరీ కళ్యాణపు సూర్య ప్రకాష్ రావు, పి ఆర్ ఓ మెటికల శ్రీనివాస రావు, జర్నలిస్ట్ వెంకటేశ్వరరావు తదితరులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు

## తిరుపతి లడ్డూను వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేయడం దారుణం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) :** తిరుపతి లడ్డును గత వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేయటం దుర్మార్గమైన చర్య అని ఎన్టీఆర్ జిల్లా బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కె. శివశర్మ మండిపడ్డారు. శుక్రవారం ఎంపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో శివ శర్మ మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం అంటే భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, అటువంటి పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని చేప నూనె పంది కొవ్వు కలిపిన నెయ్యి వాడి దుర్మార్గానికి పాల్పడ్డారన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు తిరుమలలో ఎన్నో అపవిత్రమైన పనులు చేసి భక్తులను దారుణంగా మోసం చేసి తిరుమల ప్రతిష్టని దెబ్బతీశారన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన చీడ పురుగు అని, గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలన ప్రజలకు పీడ కల అని విమర్శించారు. గతంలో చైర్మన్ గా చేసిన వైవి సుబ్బారెడ్డి ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబుని విమర్శించటం సిగ్గుచేటన్నారు. వైవీ సుబ్బారెడ్డి ,జగన్ రెడ్డి ఇద్దరూ స్వామి వారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుతాన్ని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన జగన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకులు నక్కా కృష్ణా, నెల్లూరు నాని, రెంటపల్లి రవికుమార్, పాల్గొన్నారు.

## బుద్దా వెంకన్నతో ఎంపీ కలిశెట్టి భేటీ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న నివాసానికి శుక్రవారం వచ్చిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆయనతో భేటీ అయ్యారు.తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతు బుద్దా వెంకన్న టీడీపీ కోసం ఎంతో పని చేశారని, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జిగా టీడీపీని బలోపేతం చేశారని అన్నారు.పని చేసే నాయకులను గుర్తించి చాలా ప్రోత్సహించారని,అనేక సందర్భాల్లో నాకు కూడా అండగా నిలిచి, అనేక సూచనలు చేశారని చెప్పారు. అమ్మవారి దర్శనానికి ఈరోజు విజయవాడ వచ్చానని, బుద్దా వెంకన్న ను ఇక్కడ కలవడం ఆనందంగా ఉందన్నారు. గతంలో నోళ్లు పారేసుకున్న వైసీపీ నాయకులపై సవాళ్లు విసిరి దమ్ముగా వెళ్లిన నేత బుద్దా వెంకన్న అని,తప్పకుండా ఆయన సేవలను అధినేత ఉపయోగించుకుంటారని చెప్పారు.

## విహెచ్ఆర్ గ్యాలరీలో పెన్ ఓ ఫిలియా పెన్‌షో ప్రదర్శన




**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) :** అంతర్జాతీయ కంపెనీలు చెందిన పలు రకాలైన పెన్నులు నగర ప్రజల ముందుకు వచ్చాయని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం బందరురోడ్డులోని పీవీపీ సమీపంలో వి హెచ్ ఆర్ గ్యాలరీ లో అంతర్జాతీయ కంపెనీలకు చెందిన పెన్నులు పెన్ ఓ ఫిలియా పెన్ షో ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 అంతర్జాతీయ కంపెనీలు తయారుచేసిన వివిధ రకాలైన పెన్నులు అన్ని వర్గాలు ప్రజలు కొనుగోలు చేసే విధంగా పెన్నుల ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయడం అభినందనీయమని అన్నారు. ఒక కంపెనీతో పోటీపడుతూ మరొక కంపెనీ తయారుచేసిన పెన్నులు నగరవాసులను ఆకర్షిస్తున్నాయన్నారు. యువత ప్రస్తుతం సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, తదితర వాటికే అంకితమవుతున్న దశలో వారి దృష్టి మరల చూడటానికే ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. సంస్థ అధినేత హరీష్ దేశాయ్ మాట్లాడుతూ తన సోదరులతో కలిపి 42 సంవ త్సరాలుగా స్టేషనరీ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. పెన్నుల ప్రపంచాన్ని నగరవాసుల దృష్టికి తీసుకు వచ్చే అందుకే అంతర్జాతీయ కంపెనీలకు చెందిన పెన్నుల గ్యాలరీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరవాసులు ఈ గ్యాలరీని సందర్శించాలన్నారు. ప్రత్యేక గ్యాలరీ తో పాటు అన్ని వర్గాలకు అవసరమైన వస్తువులను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. యువతకు, చిన్నారులకు మహిళలకు కావ లసిన వస్తువులను ఒకటి రెండు ఫ్లోర్లలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల జాతీ య కౌన్సిల్ ఉపాధ్యక్షులు గుడివాడ కృష్ణ కిషోర్, వ్యాపారవేత్తలు కొప్పురావూరి ప్రసాద్, మరియు పలువురు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుజన ఫౌండేషన్ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గం లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో సుజన ఫౌండేషన్, షేర్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గత ఆగస్టు నెలలో పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ప్రారంభించిన ఉచిత వైద్య శిబిరంనకు విశేష స్పందన లభిస్తోంది. ఇటీవల సంభవించిన వరదల కారణంగా వాయిదాపడిన వైద్యశిబిరం పశ్చిమ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. సెప్టెం బర్ 29 వరకు భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈశిబిరంలో మహిళల కోసం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, థైరాయిడ్, టిబి, చెవి, ముక్కు, గుండె సంబంధిత వ్యాధులకు చికిత్సలు నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులను అందజేస్తున్నారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సి ఎల్ . వెంకట్రావు, ఇ ఎన్ టి డాక్టర్ బాల కోటేశ్వరరావు, డాక్టర్ సురేష్ , గైనకాలజీ నిపుణులు డాక్టర్ రత్నప్రభ ఉచిత వైద్య శిబిరంలో తమ సేవలను అందిస్తున్నారు. ఇప్పటివరకు 1,354 మందికి ఆరోగ్యపరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను అందజేశామని శాసనసభ్యులు సుజనా చౌదరి తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి వైద్యం అందించాలనె లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పా టు చేశామని హెల్త్ క్యాంప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొమ్మ కంటి వెంకటరమణ తెలిపారు. సెప్టెంబర్ 29 వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని పశ్చిమ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుజనా ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ తెలిపారు. సుజనా ఫౌండేషన్ సిబ్బంది చింతా సృజన్, బాబి, మంతెన తరుణ్, వైద్య శిబిరంలో తమ సేవలను అందిస్తున్నారు.

## ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

### కొమ్మాలపాటి



పెదకూరపాడు, సెప్టెంబర్ 20 (ఆంధ్ర పత్రిక): తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువగా ఉండి ప్రజా పాలనకు వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కూటమి ప్రభుత్వం నిలుపుకుంటూ ముందుకు సాగుతోంది... గత వైసీపీ ప్రభుత్వం వంద రోజుల్లో కేవలం 250 రూపాయలు పింఛన్ పెంచారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పెంచిన పింఛన్ మొత్తాన్ని 7000 రూపాయలు అందించి మాట నిలబెట్టుకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నెల రోజుల పాటు వేతనాలు వేసేవారు, ఇప్పుడు ఉద్యోగులకు నెల మొదటి రోజునే అందుతున్నాయి. ప్రజా పాలనలో వంద రోజుల్లోనే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, విడుదల చేసామని, గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం నేడు కూటమి ప్రభుత్వం లో పంచాయతీలకు నిధులు విడుదల చేయడం, జలజీవన్ పథకంలో వైసీ పీ ప్రభుత్వం 4500 కోట్ల స్కామ్ చేసి ప్రజలకు ఇంటింటికి వేయాల్సిన కుళాయిలు ఆగిపోయాయి అన్నారు. వరదలతో అతలాకుతలమైన మన రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారిని అన్ని విధాలుగా ఆదుకోవ డంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం, గత వైసీపీ ప్రభుత్వం కొనుగోలు చేసిన దాన్యానికి బకాయిలు చెల్లించి రైతులను ఆదుకోవడం, ఇక దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, మహి ళకు ప్రతి నెల 1500 రూపాయలు పథకం కూడా త్వరలో ప్రారంభిస్తారని , మనది అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని అన్నారు. తిరుపతి లడ్డు ప్రసా దంలో గత వైసీపీ ప్రభుత్వం ఏకంగా జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యి వాడుతున్నారని తెలియడం చాలా భాదాకారం, దేవుడి దగ్గరే ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడటం దారుణం... ప్రజలకు ఈ వంద రోజుల్లో చేసిన మంచిని తెలిపేందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.

## మాజీ ఎంఎల్ఏ అడుసుమిల్లి జయ ప్రకాష్ మృతి



విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్ర పత్రిక) : విజయవాడ మాజీ శాసన సభ్యులు అడుసుమిల్లి జయ ప్రకాష్ మృతి చెందారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి తొలితరం శాసనసభ్యునిగా 1983-1985 మధ్య కాలంలో అడుసుమిల్లి నగరానికి సేవలు అందించారు. తరువాత విజయవాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా కూడా పనిచేసారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న జయప్రకాష్ హైదరాబాద్ ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీలో లంగ్ ఇన్ఫెక్షన్ కు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. రాత్రి పది గంటల ప్రాంతానికి విజయవాడ మొగల్ రాజపురం లోని ఆయన నివాసానికి భౌతిక కాయం చేరుకోనుండగా, శనివారం మధ్యాహ్నం విజయవాడలో అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆయన కుమారుడు అడుసుమిల్లి శ్రీతిరుమలేష్ తెలిపారు. విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులైన జయప్రకాష్ కాంగ్రెస్ లో విద్యార్థి నాయ కునిగా పనిచేసారు. తరువాత నందమూరి తారక రామారావు పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరి శాసన సభ్యునిగా గెలుపొందారు. దివంగత కాకాని వెంకటరత్నం శిష్యునిగా గుర్తింపు పొందారు. సమైక్యవాద ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధాలు కొనసాగించకుండా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న అడుసుమిల్లి జయప్రకాశ్ వివిధ దినపత్రికలకు సమకా లీన రాజకీయలపై వ్యాసాలు రాయడమే కాక, టీవీ ఇంటర్వ్యూల్లో వర్తమా న రాజకీయాలను విశ్లేషించి మంచి రాజకీయ వ్యాఖ్యాతగా గుర్తింపు పొం దారు. పలువురి సంతాపం: అడుసుమిల్లి జయప్రకాష్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయిడు జయప్రకాష్ కుమారుడు తిరుమలేష్ తో ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పారు. వర్తమాన రాజకీయల విశ్లేషకునిగా తనదైన పాత్ర పోషించారని ప్రస్తుతించారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు హైదరాబాద్ ఏఐజి ఆసుప్రతిలో నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ రాజ్య సభ సభ్యుడు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ విలువలు కలిగిన నాయకు డిని కోల్పోయామన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం వెనకడుగు వేయకుండా పనిచేసారన్నారు. మాజీ రాజ్య సభ సభ్యులు కెవిపి రామచంద్రరావు తన సంతాప సందేశంలో రాజకీయాలకు అతీతంగా విజయవాడ ప్రజలకు సేవ లు అందించటంలో ముందున్నారన్నారు. విజయవాడ తూర్పు మాజీ శాసన సభ్యులు యలమంచిలి రవి సంతాపం తెలుపుతూ విజయవాడ ప్రత్యక్ష రాజకీయలలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. మృతి చెందే చివరి క్షణం వరకు బెజవాడ రాజకీయాలలో పరోక్షంగా తన పాత్రను పోషించారన్నారు.

## అండర్-14క్రికెట్ జట్టు సెలక్టర్‌గా భీమారావు



విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్ర పత్రిక) : నగరం లోని వీపీ ఎస్ సిధార్థ పబ్లిక్ స్కూల్‌లో క్రికెట్ కోచ్ గా పనిచేస్తున్న దేశమాల భీమరావు ( బాలు ) గుంటూరు జిల్లా అండర్ -14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక కమి టీకి సెలెక్టర్ గా నియమితులయ్యారు. పటమట చెక్ పోస్ట్ సమీపంలో వుంటున్న భీమారావు గతంలో పలు అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఆడి కెప్టెన్ గా చేసి ఎన్నో మ్యాచ్ లు గెలవడానికి కారకుడయ్యాడు.. సోషల్ యాక్టివిటీలో చదువుకోలేని పేద పిల్లలకు తన వంతు సహాయం చేసున్నాడు.

## ప్రశాంతంగా ప్రారంభమైన (యుపిఎస్సి సివిల్ సర్వీస్ మెయిన్ పరీక్షలు



విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్ర పత్రిక) : నగరంలోని ఎస్ఆర్ఆర్, సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నేటి (శుక్రవారం)నుండి ప్రారంభమైన యుపిఎస్సి మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనానేటి పరీక్షకు 135 మంది అభ్యర్థులు గాను 128 మంది హాజరు.

## పెద్దకూరపాడును ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తా







కాశిపాడు జరిగిన ప్రజా వేదికలు మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్- అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు ,సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక): రానున్న రోజుల్లో పెద కూరపాడు నియోజకవర్గాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తామని పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో మెగా డీఎస్సీ,అన్నా క్యాంటీన్ లు,పెన్షన్ ల పెంపు,ఉచిత ఇసుక పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దన్నారు. కూటమి ప్రభుత్వ వందరోజుల పాలన పై శుక్రవారంపెదకూరపాడు మండలంలోని కాశిపాడు,గారపాడు గ్రామాల్లో జరిగిన “ఇది మన ప్రభుత్వం” కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొని వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం “ఇది మన ప్రభుత్వం” కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఆరు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. గ్రామ సభల్లో వచ్చిన సమస్యల తీర్మానాలకు ఆమోదం తెలిపి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. భవిష్యత్తు కార్యచరణను సిద్ధం చేసి పెదకూరపాడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను అంచలంచెలుగా అమలు చేస్తామని హామి ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో భూ రీసర్వేలో జరిగిన అవకతవకలను వెలికి తీసి పరిష్కరిస్తామన్నారు. గ్రామ సభల ద్వారా వచ్చిన రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించెందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

వైసిపి ప్రభుత్వంలో భ్రష్టుపట్టిన వ్యవస్థల ప్రక్షాళనను చంద్రబాబు టిటిడితో మొదలు పెట్టారన్నారు. నియోజకవర్గం లో పేదరికం,ఆర్థిక అసమానతల తగ్గుదలకు ప్రణాళిక రూపొందించుకుని అది అమలు దిశగా పని చేస్తామన్నారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా దీపావళి పండుగ కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారన్నారు. వరదలతో ఇబ్బంది పడినా ప్రజలకు చంద్రబాబు నిర్విరామంగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో పెదకూరపాడు మండల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు వెంకట చలపతి రావు భాష్యం ఆంజనే యులు వడ్లమూడి అప్పారావు షేక్ ముంతాజ్ మక్కెనసాగర్ షేక్ అజ్మల్ల మండల గ్రామస్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం



**- ఒకేచోట అందుబాటులో 13 బ్యాంకుల కౌంటర్లు - అక్కడికక్కడే రీషె డ్యూల్‌తో పాటు కొత్త రుణాల దరఖాస్తుల పరిష్కారం- ఫెసిలిటేషన్ కేంద్రం సేవలను ముంపు బాధితులు సద్వినియోగం చేసుకోవాలి- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిం చేందుకు ప్రత్యేకంగా విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బ్యాకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని.. బాధితులు ఈ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన బ్యాంకింగ్ సేవల ఫెసిలిటేషన్ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్‌తో కలిసి కలెక్టర్ డా. జి.సృజన సందర్శించారు. ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా ముంపు ప్రభావిత ప్రజలకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను మెరు గ్గా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. సేవలు అందించేందుకు వీలుగా వివిధ దరఖాస్తులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ బీమా సేవలకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం విజయవంతమైన నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకూ ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని.. ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు, అక్కడికక్కడే దరఖాస్తుల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన ఫాలో-అప్ కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఇందులో మొత్తం 13 బ్యాంకులు యూబీఐ, ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకుల ప్రతినిధులు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. రుణాల రీషెడ్యూల్ అవకాశాన్ని పొందడంతో పాటు వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలు వంటి సేవలు పొందొచ్చని తెలిపారు. చాలా తేలిగ్గా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ సృజన తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ఏజీఎం డి.శ్రీనివాస్, యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్ ఐఎస్ఎస్ మూర్తి, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తున్న మంచి ప్రభుత్వం

**- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**



విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) : ప్రజల ఆకాంక్షల మేరకు సుపరిపాలన అందిస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను అమలుచేస్తున్న మంచి ప్రభుత్వం మీ ముందుందని.. పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన కోరారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన విజయవాడ రామలింగేశ్వరనగర్‌లో ఇంటింటిని సందర్శించి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం అవ్వాతాతలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలకు పెన్షన్‌ను పెంచి అందజేయడం జరుగుతోందన్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలను ఆదుకోవాలన్న ఆలోచనతో అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి, రూ. 5కే భోజనం పెట్టి అమ్మలా ఆదుకుంటున్న ప్రభుత్వమిదని పేర్కొన్నారు. రైతుల కష్టాల్లో భాగంపంచుకొని వారిని కష్టాల నుంచి గట్టెక్కించాలని ధాన్యం కొనుగోలులో చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి రూ. 1,674 కోట్లను చెల్లించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. సొంత భూమిపై హక్కు పోతుందనే భయాందోళనలతో ఉన్న భూ యజమానుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి భూహక్కులపై ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో మెగా డీఎస్సీ వేసి ఉద్యోగావకాశాలను కల్పించాలన్న సాహసోపేత నిర్ణయం తీసుకున్నది ఈ ప్రభుత్వమేనన్నారు. ఇటీవల అధిక వర్షాలు, వరదల వల్ల జిల్లా అతలాకుతలం అయిందన్నారు. ముఖ్యంగా విజయవాడ నగరం బుడమేరు ముంపుతో రాత్రికిరాత్రి జలమయమైన సంఘటనను తెలుసుకొని అప్పటికప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హుటాహుటిన క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గమనించి, బాధితులకు అండగా నిలిచి వారిని అన్ని విధాలా ఆదుకోవాలనే లక్ష్యంతో కలెక్టర్ కార్యాలయాన్నే సచివాలయంగా మార్చుకొని రేయింబవళ్లు నిద్రాహారాలు మాని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, మంత్రివర్గాన్ని, శాసనసభ్యులను, ఇతర ప్రజాప్రతినిధులందరినీ నగరానికి రప్పించారన్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రజాప్రతినిధి, ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించి బాధితులకు సంపూర్ణ సహాయసహకారాలు అందేవరకు విశ్రమించని గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో తీసుకున్న చర్యలు ఇది మంచి ప్రభుత్వమనేదానికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం వినూత్న పథకాలను అమలుచేస్తుందని.. వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కలెక్టర్ సృజన స్థానిక ప్రజలకు సూచించారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే మంచి ప్రభుత్వం

**- సంక్షేమ, అభివృద్ధి పపథకాలు సద్వినియోగం చేసుకోండి: డ్వామా పిడి జె. సునీత**



విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) : ప్రజల ఆకాంక్షల మేరకు సుపరిపాలన అందిస్తున్న మంచి ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపే తం కావాలని డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. సునీత అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా డ్వామాపిడి జె. సునీత తిరువూరు పట్టణంలో నిర్వహించిన ఇంటింటిని సందర్శన కార్యక్రమం లోప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం అవ్వాతాతలకు రూ. 4 వేలు, దివ్యాంగు లకు రూ. 6 వేలకు పెన్షన్‌ను పెంచి అందజేస్తున్నట్లు తెలిపారు. ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలను కడుపు నింపాలని ఆలోచనతో అన్నా క్యాం టీన్లను పునఃప్రారంభించి, రూ. 5కే భోజనం పెట్టి అమ్మలా ప్రభుత్వం ఆదుకుంటున్నదని తెలిపారు. రైతులను కష్టాల నుంచి గట్టెక్కించాలని ధాన్యం కొనుగోలులో చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి రూ. 1,674 కోట్లను చెల్లించి ఆదుకుందన్నారు. సొంత భూమిపై హక్కు పోతుందనే భయాందోళనలతో ఉన్న భూ యజమానుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి భూహక్కులపై ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో మెగా డీఎస్సీ వేసి ఉద్యోగావకాశాలను ఇటీవల అధిక వర్షాలు, వరదల వల్ల జిల్లా అతలాకుతలం అయిందన్నారు. బుడమేరు ముంపుతో రాత్రికిరాత్రి జలమయమైన సంఘటనను తెలుసుకొని అప్పటికప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హుటాహుటిన క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గమనించి, బాధితులకు అండగా నిలిచి వారిని అన్ని విధాలా ఆదుకున్నారన్నారు. లక్ష్యంతో కలెక్టర్ కార్యాలయాన్నే సచివాలయంగా మార్చుకొని రేయింబవళ్లు నిద్రాహారాలు మాని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, మంత్రివర్గాన్ని, శాసనసభ్యులను బాధితులకు సేవలంచేలా కృషి చేసిన మంచి ప్రభుత్వమని రానున్న కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం వినూత్న పథకాలను అమలుచేస్తుందని.. వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని సునీత సూచించారు.

## నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక): ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు నంబూరు శంకరరావు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సుమారు 15 నుంచి 20 వేల రూపాయలు ఎకరానికి పెట్టుబడి పెట్టిన రైతులు పంట మునిగి తీవ్రంగా నష్టపోయారని వెంటనే ఇన్పుట్ సబ్సిడీ పంటల భీమా అమలు చేసి వారికి అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 1,22,900 ఎకరాలు సాగు భూమి ఉండగా అందులో 61 వేల 300 ఎకరాల్లో పత్తి, సుమారు 25 వేల ఎకరాల్లో వరి, కంది, మినుము, పెసర, పసుపు తదితర పంటలు వేశారని ఈ నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపుకు గురై సుమారు 25 వేల నుంచి 40 వేల ఎకరాల వరకు పంటలు పూర్తిగా మరియు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఎన్యుమరేషన్ లో పలు ఆంక్షలు విధించి కేవలం 5 ఎకరాలకే పంట నష్టం వాటిలినట్టుగా అంచనాలు వేశారని దీనివల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రతి ఎకరాకు పంట నష్ట ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ విధంగా నష్టం వాటిలినప్పుడు వ్యవసాయ శాఖ అధికారులు సచివాలయ సిబ్బందితో ఎన్యుమరేషన్ చేయించి ప్రతి హెక్టార్కు 17వేల రూపాయలు నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని పంటల భీమా అమలు చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు రకరకాల ఆంక్షలుతో కేవలం 5000 ఎకరాల్లోనే పెదకూరపాడు నియోజకవర్గంలో పంట నష్టం వాటిల్లినట్టుగా అంచనాల వేశారని పేర్కొన్నారు. అచ్చంపేట మండలంలో కేవలం 488 ఎకరాలు, బెల్లంకొండ మండలంలో 77 ఎకరాలు, క్రోసూరు మండలంలో 319 ఎకరాలు నష్టం వాటిందని అధికారులు అంచనా వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు పెదకూరపాడు అమరావతి మండలాల్లో 72,000 ఎకరాల్లో పంటలు వేస్తే కేవలం 4000 ఎకరాల్లోనే పంట నష్టం నమోదు చేశారని పునః పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు పిల్లి కోటి



చిలకలూరిపేట సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ను గురువారం సాయంత్రం ఉండవల్లి సొంత నివాసంలో చిలకలూరిపేట నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు పిల్లి కోటి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వం లో చిలకలూరిపేట మాజీ మంత్రి తనను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి లైవ్ పెట్టిఎలా హింసించారో మంత్రి లోకేష్ కి తెలిపారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులకు అందాల్సిన ఎన్నో పథకాలను రద్దు చేయించాడు. ఆ పథకాలన్నీ మీ ఆధ్వర్యంలో దళితులకు అందే విధంగా చూడాలని విన్నవించుకుంటున్నానని తెలిపారు. దేవుడి దయతో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి అదే స్టేషన్లో గౌరవం పొందే లా చేశారు అని పిల్లి కోటి మంత్రి లోకేష్ కి తెలిపారు.

## వేదవిద్యలో ఉత్తీర్ణత పొంది నిరుద్యోగులుగా ఉన్నవారికి నిరుద్యోగ భ్రుతి

విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) : దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేదవిద్య లో ఉత్తీర్ణత పొంది నిరుద్యోగులుగా ఉన్నవారికి నిరుద్యోగ భ్రుతి క్రింద నెల ఒక్కింటికి రూ.3,000/- పొందేందుకు ఆసక్తి గల నిరుద్యోగ వేద పండితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె.సుపద్నాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వేద విద్య లో క్రమాంతం ఆపై కోర్సులు అభ్యసించి ఉత్తీర్ణత పొందిన నిరుద్యోగులు, నిరుద్యోగ భ్రుతిని పొందేందుకు దరఖాస్తు తో పాటు వేద విద్య సర్టిఫికెట్లనఖలు, ఆధార్ నఖలు మరియు, ఎటువంటి ఉద్యోగం చేయటం లేదని స్వీయ వాంగ్మూల ధృవపత్రం దరఖాస్తు తో జతచేసి జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి కార్యాలయము నందు ఈనెల26వతేదీ సాయంత్రం గం.5.00 ల లోగా సమర్పించాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె.సుపద్నాదేవి ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 0866-2572004 ల్యాండ్ లైన్ నెంబర్ ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## మహిళల్లో ప్రమాదకరంగా పెరుగుతున్న ఎండోమెట్రియల్ క్యాన్సర్



విజయవాడ , సెప్టెంబర్ 20, (ఆంధ్రపత్రిక) : అత్యంత సాధారణ స్త్రీ జన నేంద్రియ క్యాన్సర్లలో ఒకటైన ఎండోమెట్రియల్ క్యాన్సర్ ( గర్భాశయ క్యాన్సర్ అని కూడా చెబుతుంటారు) ఆంధ్రప్రదేశ్లో గణనీయంగా పెరుగు తోందని ప్రపంచ గైనకాలజిక్ అంకాలజీ దినోత్సవం సందర్భంగా మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడలోని ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్ర కుమార్ వి తెలిపారు. ఒకప్పుడు పెద్ద వయసు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి ఇప్పుడు యువతులలో కూడా ఎక్కువగా నిర్ధారణ అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, ముఖ్యంగా విజయవాడ, తిరుపతి మరియు రాజమండ్రి వంటి నగరాల్లో, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని నివేదించబడ్డాయి. వీటిలోనూ ఎండోమెట్రియల్ క్యాన్సర్ పెరుగుతున్న ఆందోళనగా మారిందన్నారు. ఎండోమెట్రియల్ క్యాన్సర్కు సమర్థవంతంగా చికిత్స చేయడంలో, ముఖ్యంగా డా విన్సీ రోబోటిక్ సిస్టమ్ వంటి అధునాతన వైద్య సాంకేతికతల లభ్యతతో, తొలిదశ లోనే రోగ నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ధర్మేంద్ర నొక్కిచెప్పారు. రోగనిర్ధారణ అలస్యమైన ఎడల అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది.” అని ఆయన హెచ్చరించారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు రోబోటిక్ - సహాయక శస్త్ర శస్త్రచికిత్స వంటి అధునాతన చికిత్సా పద్ధతులను మెరుగ్గా స్వీకరించటం యొక్క తక్షణ అవసరమని ఆరోగ్య సంరక్షణ నిపుణులు, మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నుండి సర్జికల్ అంకాలజిస్ట్ దర్మేంద్ర తెలిపారు.

# ఉపాధ్యాయుల ఆశలు, ఆశయాలు నెరవేరేనా?

## డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిప్యూటేషన్ వేయొద్దని డీఈవో లకు ఆదేశాలు జారీ

**డిప్యూటేషన్ల పై నిర్ణయాధికారం రాష్ట్ర విద్యాశాఖదే-కృష్ణా జిల్లా విద్యాశాఖలో ప్రక్షాళన జరిగేనా?-వివరాలు కోరిన రాష్ట్ర విద్యాశాఖ?-ఎక్కడికి బదిలీ అవుతామో? అని విద్యాశాఖ అధికారుల సిబ్బంది గుండెల్లో గుబులు..!**





**మచిలీపట్నం, సెప్టెంబర్20(ఆంధ్రపత్రిక):** ఉపాధ్యాయుల డిప్యూటే షన్లు ఫారిన్ సర్వీసులపై రాష్ట్ర విద్యాశాఖ ఒక కొలిక్కి వచ్చింది. ప్రస్తుతం ఫారిన్ సర్వీసులు, డిప్యూటేషన్ల పై పనిచేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి ఏమిటి? అని పనిచేస్తున్న ఉపాధ్యాయులు చర్చించుకోవడం జరుగు తొంది. వారి కదలిక కూడా సంభవమేనా? అనే ప్రశ్న మెదలవు తోంది. ఉపాధ్యాయుడు విద్యావ్యవస్థకు మూల స్తంభం. అలాంటి ఉపాధ్యా యుడు బోధనకే పరిమితం అవ్వాలి తప్ప, బోధ నేతల పనులలో ఉపాధ్యాయుల ప్రమేయం ఉండకూడదనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం సంస్కరణలకు తెర తీసింది. ఇది నిజంగా అభినందించదగ్గ విషయం. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, కూటమి ప్రభుత్వం కృషి చేయడం హర్షనీయమే. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ జిల్లా విద్యాశాఖ అధికారులకు డిప్యూటేషన్లను తమకు తెలియకుండా నియమించకూడదని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇది శుభ పరిణామం. ళ్ల తరబడి విద్యాశాఖ కార్యాలయంలో ఫారిన్ సర్వీస్, డెప్యూటేషన్ అనే రకరకాల పేర్లతో పాతుకుపోయిన ఉపాధ్యాయుల గుండెల్లో గుబులు మొదలైంది. ఇన్నాళ్లకైనా సంస్కరణలకు శ్రీకారం చుట్టడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, కృష్ణాజిల్లా విద్యా శాఖ లో సంస్కరణల పనులు సజావుగా సాగేనా? అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. అన్నీ సవ్యంగా జరిగి ఫారిన్ సర్వీస్, డిప్యూటేషన్ పేర్లపై కొనసాగుతున్న ఉపాధ్యాయులు బడిబాట పడితే ప్రభుత్వ బడులు పునరుత్తేజం పొంది బలోపేతం అవుతాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఫారిన్ సర్వీస్ డిప్యూటేషన్ల పేరుతో, దాదాపు 10, 15 సంవత్సరాలు పైగా పాఠశాల మొహమే చూడని ఉపాధ్యాయులకు నిజంగా ఇది మింగుడు పడని విషయమే. వారు పాఠ్య బోధన కూడా మర్చిపోయి ఉపాధ్యాయులు అనుకుంటున్నారు. ఇన్నాళ్లు పూర్తిగా కార్యాలయాలకే అంకితం అవడం, బోధన మర్చిపోవడం వల్ల, ఉపాధ్యాయుల అంతరంగంలో అనేక ప్రశ్నలు కదలాడుతున్నాయి. ఇలాంటి ఉపాధ్యాయులకు బోధనలో మెళకువల పై, తిరిగి అవగాహన కల్పిస్తూ శిక్షణ తరగతులు నిర్వహించాల్సిన బాధ్యత కూడా విద్యాశాఖ పై ఉందనడం నిర్వివాదాంశం. ఏళ్ల తరబడి కొంతమంది ఉపాధ్యాయులు కార్యాలయ సేవకు అంకితమవడంలో పాత్ర విద్యాశాఖ అధికారులదా? రాజకీయ నాయకులదా? చాలామంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీసులపై కార్యాలయాల్లో కొనసాగడంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని అనుకుంటారు. ఒకవేళ రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నా, ఐదు సంవత్సరాలకు మించి ఉండదు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఫారిన్ సర్వీసు డెప్యూటేషన్ల పై వచ్చిన ఉపాధ్యాయులు ఏళ్లు గడుస్తున్నా సరే! వారి సేవలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనే.. విద్యాశాఖ అధికారుల ప్రమేయం వల్లే కార్యాలయం లో కంచి గరుడ సేవలో సదరు ఉపాధ్యాయులు పునీతమవు తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఫారిన్ సర్వీసులు, డిప్యూటేషన్లు అనే రకరకాల పేర్లతో, తరించడం గమనార్హం. డి ఈ ఓ కార్యాలయంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందికి, రాష్ట్రస్థాయి అధికారుల, జిల్లా స్థాయి అధికారుల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఉపాధ్యాయ లోకం గుసగుసలాడుకుంటుంది. కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో ప్రక్షాళన పర్వానికి తెర తీసింది. జిల్లాలో ఉపాధ్యాయ వివరాలు పంపాలంటూ డీఈఓకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. అనధికారకంగా గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుల జాబితా, ఫారిన్ సర్వీసులపై ఎంతమంది పనిచేస్తున్నారు? డిప్యూటేషన్ల పై ఎంత మంది పనిచేస్తున్నారు? అలాగే ఉపవిద్యాశాఖ అధికారి కార్యాలయంలోనూ మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయాల్లో బడికి వెళ్లకుండా అనధికారికంగా ఎంతమంది పనిచేస్తున్నారు? సమగ్రంగా సమాచారాన్ని ఆరాతీస్తున్నట్లుగా తెలుస్తోం ది. ఆ ప్రకారం జిల్లా విద్యాశాఖ అనధికారికంగా గైర్హాజరవుతున్న ఉపాధ్యా యుల జాబితా సిద్ధం చేయడానికి సంసిద్ధంగా ఉందని తెలుస్తోంది. అలాగే ఇతర కార్యాలయాల్లో డిప్యూటేషన్లతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జాబితా వివరాలు కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇదిఇలా ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది ఎంత కాలం నుండి పనిచేస్తున్నారు అనే వివరాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఆయా ఉద్యోగుల గుండెల్లో గుబులు మొదలైంది.

అలా గుబులు మొదలైన ఉద్యోగులు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి పరుగులు తీస్తూ, తమ పరపతి అనే అస్త్రాన్ని ఉపయోగించ డానికి పావులు కదుపుతున్నారని బోగట్టా. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వద్ద వీరి ఆటలు సాగుతాయా? రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదే శాల మేరకు జిల్లా విద్యాశాఖ నిబద్ధతతో ఫారిన్ సర్వీసు, డిప్యూటేషన్లపై పనిచేస్తున్న ఉపాధ్యాయులను తిరిగి పాఠ శాల బాట పట్టిస్తుందని ఆశిద్దాం. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ ప్రక్షాళనకు నడుం కట్టి కంకణ బద్ధులై విద్యాశాఖను గాడిలో పెట్టడానికి, తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాల లను తరచూ సందర్శిస్తూ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ మెరుగైనవిద్యా బోధన చేయాలని సూచనలు అందిస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్న విద్యాశాఖ మంత్రి కృష్ణాజిల్లా విద్యాశాఖ ను పూర్తిగా గాడిలో పెట్టడానికి సఫలీకృతం అవుతారని ఆశిద్దాం.

## జమిలి ఎన్నికలపై చర్చా గోష్టి

**గుంటూరు ,సెప్టెంబర్20(ఆంధ్రపత్రిక):** జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జమిలి ఎన్నికలు అవసరమా? సాధ్యమా ? అనే అంశం పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చర్చా గోష్టిలో ప్రధాన వక్తలుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు డా!ఎన్. తులసీ రెడ్డి, శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తారు. జమిలి ఎన్నికలు అమల్లోకి రావాలంటే 18 రాజ్యాంగ సవరణలు అవసరమౌతాయని, 15 రాష్ట్రాలు ఆమోదించాలని వివరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణలను అమలు చేయటానికి కావలసిన 67శాతం మెజారిటీ లేదన్నారు. ఎన్డీఏ కు లోక్ సభలో 293 సభ్యులు ఉండగా 362 సభ్యుల ఆమోదం కావాలని రాజ్యసభలో ఎన్డీఏ కు 121 మంది మాత్రమే సభ్యులున్నారనీ, 164 మంది రాజ్యసభ సభ్యుల అవసరం ఉందన్నారు. లోక్ సభ, శాసన సభ్యులు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరపాలంటే 5 కోట్ల మంది పోలింగ్ సిబ్బంది అవసరమని, 25 లక్షల ఈవీఎంలు అవసరమన్నారు. అందుబాటులో కోటి మంది సిబ్బంది 12 లక్షల ఈవీఎంలు మాత్రమే ఉన్నాయన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ఫెడరిజం కు గొడ్డలి పెట్టు అని భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశంలో జమిలి ఎన్నికలు సాధ్యం కాదన్నారు. జమిలి ఎన్నికల వలన రాష్ట్రాల, స్థానిక సంస్థల సమస్యలు ఎన్నికల సమయంలో చర్చకు రావని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు, రాష్ట్రాల, స్థానిక సంస్థల ప్రయోజనాలను కాపాడుకోవాలని భావించేవారు, దేశంలో భిన్నత్వ ధోరణులను ఆమోదించేవారు ఈనెల 24న గుంటూరులో జన చైతన్య వేదిక హాలులో జరిగే చర్చా గోష్టిలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## చిలకలూరిపేట మండలం స్కూల్ గేమ్స్

### అండర్-14, 17 టోర్నమెంట్ కం సెలక్షన్





**చిలకలూరిపేట, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** మండల స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ వేలూరు క్రీడా ప్రాంగణంలో జరిగినవి. ఇ పోటీలకు మండల పరిధిలో ఉన్న హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ ,కోకో గేమ్స్ అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు టోర్నమెంట్ కం సెలక్షన్ జరిగినవి ఈ యొక్క పోటీలకు మండల పరిధిలోని హైస్కూల్ నుండి 320 క్రీడాకారులు పాల్గొన్నారు 17 సంవత్సరాల బాలుర విభాగంలో వాలీబాల్ విన్నర్ గా జిల్లా పరిషత్ హై స్కూల్ పసుమర్రు ,రన్నర్స్ గా జిల్లా పరిషత్ హై స్కూల్ మురికిపూడి, అండర్ 14 విభాగంలో ఏపీ ఆర్ ఎస్ స్కూల్ రాజాపేట విన్నర్ గాను ,జిల్లా పరిషత్ హై స్కూల్ పస్మరుగాను, కబాడీ 17 సంవత్సరాలు విభాగంలో ఏ ఎం జి హై స్కూల్ విన్నర్ గాను జిల్లా పరిషత్ హైస్కూల్ కావూరు రన్నర్ గాను, అండర్ 14 బాలేరు విభాగంలో ఏ ఎం జిస్కూల్ విన్నర్ గాను ఏపీ ఆర్ ఎస్ హై స్కూల్ రాజాపేట రన్నర్ గాను కోకో 17 సంవత్సరాల విభాగంలో ఏ ఎం జి హై స్కూల్ విన్నర్ గాను ఏపీ ఆర్ ఎస్ రన్నర్ గాను కోకో 14 సంవత్సరాల విభాగంలో ఏ ఎం జి హై స్కూల్ విన్నర్ గాను జిల్లా పరిషత్ హై స్కూల్ కోమిటి నేని వారి పాలెం రన్నర్ గాను గెలవడం జరిగినది అలాగే బాలికల విభాగంలో వాలీబాల్ 17 సంవత్సరాలు విభాగంలో కేజీబీవీ పోతవరం విన్నర్ గాను వేద స్కూల్ ఆఫ్ లర్నింగ్ రన్నర్ గాను వాలీబాల్ 14 సంవత్సరాల కేటగిరిలో కేజీబీవీ పోతవరం విన్నర్ గాను జడ్.పి.హెచ్.ఎస్ వేలూరు రన్నర్ గాను అలాగే కబాడీ 17 సంవత్సరాల విభాగంలో ఏ ఎం జి హై స్కూల్ విన్నర్ గాను జిల్లా పరిషత్ హైస్కూల్ వేలూరు రన్నర్ గాను కబాడీ 14 సంవత్సరాలు విభాగంలో ఏఎంజీ విన్నర్ గాను జడ్.పి.హెచ్.ఎస్ వేలూరు రన్నర్ గాను కోకో 17 సంవత్సరాలు విభాగంలో ఏ ఎం జి విన్నర్ గాను జిల్లా పరిషత్ హై స్కూల్ మురికిపూడి రన్నర్ గాను 14 సంవత్సరాలు విభాగంలో జిల్లా పరిషత్ హైస్కూల్ మురికిపూడి విన్నర్ గాను ఏఎంజీ రన్నర్ గాను గెలవడం జరిగినది అలాగే ఒక టోర్నమెంట్లో పాల్గొని మంచి క్రీడా ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను చిలకలూరిపేట మండల స్థాయి టీంకు సెలెక్ట్ చేయడం జరిగినది ఈ యొక్క పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సురేష్ కుమార్ పర్యవేక్షణలో చిలకలూరిపేట మండల కోఆర్డినేటర్ పొదిలి వెంకటేశ్వర్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇస్మాయిల్ పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఖాదర్ మస్తాన్ చిలకలూరిపేట జోన్ అధ్యక్షులు ఎస్.కె కాసిం బుడే సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు అత్యాయమే సువర్ణ రాజు రాజు మనోహర్ కపిల్ దేవిడ్ రాజ్ అమీర్ తిరుమల బాయ్ మీనా కుమారి సంతి పాల్గొన్నారు.

## తిరుపతి ప్రసాదంలో నెయ్యి కల్తీపై

# విచారణ జరపాలి

### తిరుమల పవిత్రతకు భంగం కలిగించారు

### వైసీపీ పాలనలో హిందు దేవాలయాలపై దాడులు

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** కోట్ల మంది భక్తులు పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదంలో వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కలియుగ వైకుంఠనాథుడి మహాప్రసాదమైన లడ్డూ తయారీలో వైసీపీ ప్రభుత్వం కక్కుర్తికి పాల్పడటం దారుమన్నారు. గుజరాత్ కు చెందిన ఎన్‌డీడీబీ కాఫ్ లిమిటెడ్ సంస్థ చేసిన నిర్ధారణ పరీక్షల్లో నెయ్యిలో భారీగా కల్తీ జరిగినట్లు వెల్లడైందని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పరమ పవిత్ర క్షేత్రంలో జరిగిన తప్పిదం ఏదైనా అది ఎంత మాత్రం సమర్థనీయం కాదన్నారు.

**వైసీపీ పాలనలో హిందుదేవాలయాలపై దాడులు :** అధికారంలో ఉన్న సమయంలో వైసీపీ హిందూ మతాన్ని, హైందవధ ర్మాన్ని కించపరిచేలా వ్యవహరించారని బాలాజి గుర్తు చేశారు. అప్పట్లో . హిందువుల మనోభావాలు మంటగలిపి.. నిబంధనలు, ఆచారాలు, సంప్ర దాయాలు గాలికొదిలేయటం వైసీపీ పాలనలో నిత్యకృత్యంగా మారాయని పేర్కొన్నారు. నాడు వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో వరుసగా హిందు దేవాలయాల మీద దాడులు జరిగాయని పేర్కొన్నారు. అంతర్వేది రథం కాలిన అంశం విజయవాడ దుర్గగుడి రథం నుంచి వెండి సింహాలు మాయం కావడం విజయనగరం జిల్లాలో రామతీర్థంలో కోదండ రాముని విగ్రహాన్ని అపవిత్రం చెయ్యడం వంటివి వైసీపీ హయాంలోనే జరి గాయన్నారు. . తిరుమల పవిత్రతకు భంగం కలిగించారని,, తిరుమల కొండపై పారిశుద్ధ్యం నుంచి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా నాశనం చేశారని ఆరోపించారు. దేవుని ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని విమర్శి ంచారు. వైసీపీ అధికారంలో ఉండగా తిరుపతి లడ్డూ ప్రసాదం నాణ్యత నాసిరకంగా తరాయైందని భక్తులు పెద్ద ఎత్తున ఆరోపణలు గుప్పించారని, అందుకు కారణమేంటో ఇప్పుడు బయట పడిందన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం

### 45వ డివిజన్ టిడిపి ఇన్చార్జి పి వీ ఫణి కుమార్




**మచిలీపట్నం సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, 45వ డివిజన్ సచివాల ఎడ్మిన్, షేక్ అల్లాబక్షు కూటమి ప్రభుత్వం100 రోజులలో ప్రజలు మెచ్చే విధంగా చేసిన కార్యక్రమాలు, మరియు అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను డివిజన్ లోని ప్రజలకువివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూఅన్నా క్యాంటీన్ లను రాష్ట్రవ్యాప్తంగా పునప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు ది, కూటమి ప్రభుత్వానిదే అన్నారు. అవ్వ తాతల పెన్షన్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబు దే అన్నారు. చంద్రబాబు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారని, ఇంటింటికి వెళ్తుంటే ప్రజలు చంద్రబాబును, పవన్ కళ్యాణ్ లను మెచ్చుకుంటున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఒకటో తేదీకే ఉద్యోగులకు జీతాలు అందిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. కృష్ణాజిల్లాలో వరదలు విలయ తాండవం చేస్తుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని రాష్ట్ర ప్రజలకు ఒక తండ్రి లాగా చంద్రబాబు సేవ చేశారు అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించింది అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పంచాయతీలకు జీవం పోసిన ఘనత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఘనత అన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నెరవేరుస్తారని, వంద రోజులలోనే ఇచ్చిన హామీలలో ముఖ్యమైన హామీ లను నెరవేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కుడు, కోమటి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామ చంద్రమూర్తి, సూరిశెట్టి హరికృష్ణ, తదితరులతోపాటు 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సాయి మహానుభావా ఉత్తమ జాతీయ సేవా పురస్కారాల గోడ పత్రిక

### ఆవిష్కరించిన పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, పట్టణ ఎస్సై చెన్నకేశవులు, అసిస్ట్ డైరెక్టర్ హరీష్ దంపతులు.





**చిలకలూరిపేట, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తారీకు షిరిడి సాయినాథుని 189వ జయంతి సందర్భంగా సాయి భక్తుల సమ్మేళనం మరియు శ్రీ సాయి మహానుభావ ఉత్తమ జాతీయ సేవ పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ పూసపాటి బాలాజీ తెలిపారు, ఆ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను పట్టణ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీహరి బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. మరియు పట్టణ ఎస్సై చెన్నకేశవులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్న అసిస్ట్ డైరెక్టర్ హరీష్ దంపతులు చేతుల మీదుగా గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అరెస్ట్ ప్రెసిడెంట్ బాలాజీ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే సాయి భక్తులు మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థల నిర్వాహకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. వారికి సేవకు గుర్తింపుగా జై జై సాయి ట్రస్ట్ తరఫున శ్రీ సాయి మహానుభావా ఉత్తమ జాతీయ సేవా పురస్కారాలను అందిస్తున్నట్టు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కూడా ఆ రోజున జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు మానేపల్లి సుధాకర్ అమర్తలూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం...

### కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై ప్రజలకు అవగాహన





**చిలకలూరిపేట, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా వంద రోజుల పాలనలో ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు, స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం అనే స్టికర్ని ఇంటింటికి మన ప్రభుత్వం గురించి వివరిస్తూ వారి గోడలకు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,సీనియర్ మహిళా నాయకురాలు మిరియాల రత్నకుమారి తెలుగు మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్. ఆళ్ల సీతారామి రెడ్డి. ముల్లా కరిముల్లా. తోట బ్రహ్మాస్వాములు. నాగపూర్ణ ఒంటి పులి వెంకట్. శివరావు.తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు . వివిధ హోదా లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహణ




**బాపట్ల, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర , సాంకేతిక కళాశాలలో స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్ర మం శుక్రవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాల యం సమీపంలోని ఉద్యానవనంలో నాలుగవ రోజు సేవా జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేతి తొడుగులు, చెత్త సంచులు తోట పని పనిముట్లతో ఉద్యానవనం చేరుకుని, ఉద్యాన వనంలో గురువారం నాడు శుభ్రం చెయ్యగా మిగిలిన భాగాన్ని శుభ్రపరచడం జరిగింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ పదార్థాలను చెత్తను సేకరించి ,పెరి గిన గడ్డీ మొక్కలు తొలగించారు.

విద్యార్థిని విద్యార్థులకు సమాజ సేవ పట్ల ఉన్న ఉత్సాహానికి కళాశాల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అభినందించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర మరియు డాక్టర్ బ్లెస్సి సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలొ వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మానవ జాతికి

# మొక్కలే జీవనాధారం




**కలిదిండి, సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కలిదిండి మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ2024 సచివాలయ సిబ్బందితో కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటి,నీళ్లు పోసి, సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మానవజాతికి మొక్కలే జీవన ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాల మనుగడను కాపాడుదామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపై ఉందని అన్నారు, ప్రతి ఒక్కరూ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పెంచే విధంగా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ సచివాలయకార్యదర్శి సూర్య ప్రకాష్, మహిళా పోలీస్ జి భారతి, విలేజ్ సర్వేయర్ రవితేజ, కురెళ్ళ శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో సీఎం

(మొదటిపేజీ తరువాయి)

సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలా వుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. 'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. తాను మొదటిసారి సీఎం అయిన




తర్వాత 75 రూపాయలకు పెన్షన్ పెంచా. ఇప్పుడిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు నేనే పెంచా. ఉద్యోగులకు సెలవులు వచ్చినా జీతాలు ఇచ్చాం. ప్రతీ నెలకు ఒకసారి అధికారులు మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళిక చేశాను. నేను వెళ్లి పరిశీలించి ఇళ్ల వద్ద వారి సమస్యలు తెలుసుకున్నా. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడ్డ పఠాన్ కాజావలి కుటుంబానికి ఆదుకుంటాం. గాడి తప్పిన పాలనను గాడిలో పెడతామని మమ్మల్ని గెలిపించారు. అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు. పేదల పట్ల ఉదారంగా ఉంటా.. అధికారులు తప్పులు చేస్తే వదిలిపెట్టను. జగన్ శిష్యులు కొందరికి ప్రభుత్వం అంటే లెక్కలేనితనంగా ఉంది. ఎదురుదాడి చేస్తే భయపడతారనుకుంటున్నారు. ఎదురుదాడి చేస్తే భయపడను. తాటతీస్తా అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# మాటనిలబెట్టుకున్న మంత్రి లోకేష్

### బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసీస్ కేంద్రంను ప్రారంభించిన నారా లోకేష్

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నేరవేర్చారు. శుక్రవారం ఉదయం 10:45 గంటలకు చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని డయాలసిస్ సెంటర్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నూతనంగా నిర్మించిన ఔట్ పేషెంట్ విభాగంను ఆయన ప్రారంభించారు. అనంతరం డయాలసిస్ పేషంట్లతో మంత్రి నారా లోకేష్ మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యన్.కోటూరు గ్రామం వద్ద నిర్వహించిన ప్రజా వేదికలో నారా లోకేష్ పాల్గొని ప్రజల వద్ద నుండి విన్నతులు స్వీకరించారు. అనంత



రం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారంటే ఆనాడు సీఎం జగన్ భయపడ్డి నా మైక్‌ను లాక్కున్నారని చెప్పారు. బంగారుపాళ్యంకు వస్తే ఆనాటి ప్రభుత్వం ఆదేశాలతో పోలీసులు నన్ను అడ్డుకున్నారు. కానీ నేను ఎక్కడా తగ్గకుండా పాదయాత్ర కొనసాగించడం జరిగిందన్నారు. గతంలో ప్రజా ప్రతినిధులు ప్రజలను దూరం పెట్టారని, ముఖ్యమంత్రి నుండి సర్పంచ్ వరకు ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించి ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనే భావన ప్రజలలో వచ్చేలా పని చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఒక మంచి పని చేయాలంటే పట్టుదల, క్రమ శిక్షణ ఉండాలన్నారు. గతంలో యువగళం పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యంలో యువగళం దండయాత్రగా మారి విశాఖపట్నం వరకు తనను నడిపించిందని, బంగారుపాళ్యంను తన గుండెల్లో పెట్టుకుంటానని, అన్ని విధాల అభివృద్ధికి భాధ్యత తీసుకుంటానన్నారు. యువగళం పాదయాత్రలో ప్రతి 100 కి.మీ లకు ప్రజల సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా ప్రజల కోరిక మేరకు బంగారుపాళ్యంకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన 100వ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.3 కోట్ల ఖర్చుతో 5 పడకలతో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకుంటున్నామన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటిని అందించే పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# హీరోయిన్ జెత్వానీ కేసు

(మొదటిపేజీ తరువాయి)

వేరే వ్యక్తి దగ్గర ఫోర్జరీ డాక్యుమెంట్లు ఇచ్చి రూ.ఐదు లక్షలు తీసుకుని ఒప్పందం చేసుకుందని కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పెద్ద ఎత్తున పోలీసుల టీం ముంబై వెళ్లింది. రెండు రోజుల పాటు నిఘా పెట్టి ఆమె కుటుంబం మొత్తాన్ని అరెస్టు చేసి తీసుకువచ్చారు. చిన్న చిన్న నేరాల్లోనే ప్రెస్ మీట్లు పెట్టే పోలీసులు ముంబైలో టెర్రరిస్టు తరహాలో అరెస్టు చేసి తీసుకు వచ్చిన హీరోయిన్ జత్వానీ విషయాన్ని మాత్రం బయటకు తెలియనివ్వలేదు. దాదాపుగా నెలన్నర తర్వాత ఆమెకు బెయిల్ రావడంతో ముంబైకి వెళ్లారు. ప్రభుత్వం మారిన తర్వాత ముంబై నటిని విజయవాడ పోలీసులు వేధించినట్లుగా ఆరోపణలు వచ్చాయి. మీడియాలో ఈ వార్తలు రావడంతో.. ముంబై నటి జత్వానీ స్పందించారు. విజయవాడ పోలీసులు తన విషయంలో వ్యవహరించిన విధానాన్ని మీడియా ముందుకు వచ్చి చెప్పారు. తర్వాత విజయవాడకు వచ్చి తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ప్రాథమిక దర్యాప్తు జరిపిన పోలీసులు.. జత్వానీ పై కేసు పెట్టక ముందే.. అరెస్టు చేయడానికి ఏర్పాట్లు చేశారని గుర్తించారు. అలాగే కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు కూడా తప్పుడుదేనని గుర్తించారు. కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదులో పొలాన్ని అమ్మకానికి పెట్టిందని చెప్పిన వ్యక్తులు తమకు అసలు జత్వానీనే తెలియదని పోలీసులకు చెప్పారు. తమకు జత్వానీ తెలియదని.. తమకు పొలం అమ్మకానికి పెట్టలేదని.. తాము ఎవరికీ డబ్బులివ్వలేదన్నారు. శ్రీవారి దర్శనం కోసం టిక్కెట్లు ఇప్పిస్తామంటే తమ ఆధార్ కార్డులు కుక్కల విద్యాసాగర్ అడిగితే ఇచ్చామని అంతకు మించి తమకేమీ తెలియదన్నారు. అలాగే పోలీసులు ఫిర్యాదులో జెత్వానీ ఫోర్జరీ చేసిందని చెబుతున్న డాక్యుమెంట్‌ను కూడా ఇక్కడే తయారు చేశారని గుర్తించారు. దీంతో ముగ్గురు ఐపీఎస్ అధికారులపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. కుక్కల విద్యాసాగర్‌ను ప్రశ్నించిన తర్వాత వారిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది.

# ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు.

# చంద్రబాబువి డైవర్షన్ పాలిటిక్స్

(మొదటిపేజీ తరువాయి)

ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాలిటీ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిఫై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి ఫైల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో తనను అరెస్ట్ చేశారంటూ ఐఏఎస్, ఐపీఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు జగన్. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని అన్నారు. ఇంతటి నీచమైన పనిని ఎవరైనా చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఇలా పచ్చి అబద్దాలు చెప్పడం ఏంటన్నారు. ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని.. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని జగన్ స్పష్టం చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్నట్లుగానే.. ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు జగన్. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ గుర్తింపు సర్టిఫికెట్ తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ట్యాంకు శాంపిళ్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని.. మూడు టెస్టులు పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ చెప్పారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్దాలు చెబుతున్నారని జగన్ విమర్శించారు. జులై 12న శాంపిల్స్ తీసుకున్నారని అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. జులై 17న ఎన్‌డీడీబీ నెయ్యి శాంపిల్స్ పంపించారని ఎన్‌డీడీబీ ఆ రిపోర్ట్‌ను జులై 23న అందజేసిందన్నారు. మరి జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం ఏంటని జగన్ అన్నారు.

# నివేదిక ఇవ్వండి

**అమరావతి, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** తిరుమల కల్తీ లడ్డూ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతోంది. తిరుమల కల్తీ లడ్డూపై ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండిస్తున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారధితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదే ఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు.

# నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి లేదు

**మహారాష్ట్ర, సెప్టెంబర్ 20:** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు. తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు. అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సీఎం రేవంత్‌కు ఊరట

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్టు ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

# నిజ నిర్ధారణ జరగాలి

### లడ్డూ వివాదంపై స్పందించిన ఏపీసీసీ చీఫ్ షర్మిల

**అమరావతి,సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** తిరుమల లడ్డూలో కల్తీపై కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. "గవర్నర్‌ను కలిసి లడ్డూ కల్తీ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తాం. వైకాపా విశ్వసనీయతను కోల్పోయింది. వైఎస్ఆర్ మంచి పేరు సాధిస్తే.. జగన్ చెడ్డపేరు తెచ్చుకున్నారు. హామీలు అమలు చేయకుండా గతంలో మోసం చేశారు.
రుషికొండపై ఆయన కబ్జాలు చేశారు. వైఎస్ఆర్‌కు జగన్‌కు పొంతనే లేదు. వైకాపా అంతం అయినట్లే.. ఆ పార్టీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా అందులో ఉండరు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి" అని షర్మిల తెలిపారు. 100 రోజుల తర్వాత విషయం చెప్పడానికి కారణమేంటి?,100 రోజుల పాలనా వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికా.. విషయం ముందే తెలిస్తే ఎందుకు విచారించలేదని చంద్రబాబును నిలదీశారు. వివాదాన్ని కేవలం రాజకీయం చేయాలనుకున్నారా? అని ప్రశ్నించారు.

# తిరుమల లడ్డూ వివాదంపై హైకోర్టుకు వైఎస్సార్‌సీపీ

**అమరావతి,సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** తిరుమల లడ్డూ వివాదంపై వైఎస్సార్‌సీపీ.. హైకోర్టును ఆశ్రయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపణలను హైకోర్టు ధర్మాసనం వద్ద వైఎస్సార్‌సీపీ న్యాయవాదులు మెన్షన్ చేశారు. ఇక, సీఎం చంద్రబాబు ఇటీవలే తిరుమల లడ్డూ ప్రసాదాల్లో జంతువుల ఫ్యాట్ కలిపారని ఆరోపణలు చేసిని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలపై సిట్టింగ్ జడ్జీతో లేకపోతే హైకోర్టు ఓ కమిటీ ఏర్పాటు చేసి విచారించాలని లాయర్లు కోరారు. ఈ సందర్భంగా ధర్మాసనం.. బుధవారం రోజున దీనిపై వాదనలు వింటామని తెలిపింది.

# సీబీఐపై సుప్రీంకోర్టు ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత హింసకు సంబంధించిన కేసు దర్యాప్తును కల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే సాక్షులను బెదిరించే అవకాశం ఉందన్న కారణంతో ఈ 45 కేసులను బెంగాల్ నుంచి మరోరాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ సీబీఐ గతేడాది డిసెంబర్‌లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ క్రమంలో నేడు విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం.. బెంగాల్‌లోని మొత్తం న్యాయవ్యవస్థపై సీబీఐ అభ్యంతరాలు వ్యక్తం చేయడంపై తప్పుపట్టింది. సీబీఐ తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును ఉద్దేశించి బెంచ్ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బదిలీ పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని సూచించింది. 'మిస్టర్ రాజు.. బెంగాల్‌లోని అన్ని కోర్టులు ఘర్షణ వాతావరణంలో ఉన్నాయని మీరు మాట్లాడుతున్నారు. దీనికి మీరు ఎటువంటి ఆధారాలు ఈ పిటిషన్‌లో ప్రస్తావించారు? విచారణలు సక్రమంగా జరగడం లేదని, అక్రమంగా బెయిళ్లు ఇస్తున్నాయని ఆరోపణలు చేశారు. న్యాయ వ్యవస్థ మొత్తం ఘర్షణ వాతావరణంలో పని చేస్తోందనేలా పిటిషన్ ఉంది. మీ అధికారులకు (సీబీఐ) జ్యుడీషియల్ అధికారులంటే ఇష్టం లేకపోవచ్చు. కానీ అలాంటి ప్రకటనలు చేయవద్దు' అని సీబీఐకి సూచించింది. ఈ పిటిషన్ ధిక్కార నోటీసుకి తగిన కేసని.. న్యాయవాదికి సమన్లు జారీ చేస్తామని సుప్రీం ధర్మాసనం బెదిరించింది. అయితే న్యాయవ్యవస్థపైన చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా లేవని ఏఎస్‌జీ రాజు చెప్పారు. పిటిషన్ రాతలో కొంత లోపం ఉన్నట్లు అంగీకరించి క్షమాపణలు కోరవడంతో కోర్టు తీవ్ర చర్యలు తీసుకోలేదు. అనంతరం పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతించింది. దీంతో కొత్త పిటిషన్‌ను సమర్పిస్తామని ఎస్వీ రాజు కోర్టుకు తెలపడంతో పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ

(మొదటిపేజీ తరువాయి)

తేలడంతో లడ్డూ తయారీలో ఏఆర్ డెయిరీ నెయ్యి వాడడం ఆపేశామని చెప్పారు. లడ్డూ తయారీకి ఏఆర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది. టీటీడీకి సొంత టెస్ట్ ల్యాబ్ లేదు. జులై5,6 తేదీల్లో రెండు నెయ్యి ట్యాంకర్లలోని శాంపిల్స్‌ను బయట ల్యాబ్‌లలో టెస్ట్‌కు పంపాం. ఏఆర్ డెయిరీ నెయ్యిలో కల్తీ జరిగినట్లు ఈ టెస్ట్‌లలో తేలింది. దీంతో సరఫరాదారులందరికీ వార్నింగ్ ఇచ్చాం. నెయ్యి సరఫరా కోసం కొత్త కాంట్రాక్టర్‌తో టెండర్ ఖరారైంది'అని ఈవో తెలిపారు.

# హింసను విడనాడాలి

**ఛత్తీస్‌గఢ్, సెప్టెంబరు 20:** మావోయిస్టులపై జరిపిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అమిత్ షా అన్నారు. ఇప్పుడు ఈ సమస్య ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాల్లో మాత్రమే ఉంని, పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి (ఆంధ్రప్రదేశ్) వరకు కారిడార్ నిర్మించాలని మావోయిస్టులు ఒకప్పుడు ప్లాన్ చేశారని చెప్పారు. హింసను విడనాడాలని, ఆయుధాలు వదలి లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నక్సలైట్లకు విజ్ఞప్తి చేశారు. నక్సలైట్లు అలా చేయకుంటే వారిపై సమగ్ర పోరాట యాత్ర చేపడుతామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల హింసాకాండలో 55 మంది బాధితులను షా పరామర్శించారు. 'బస్తర్ పీస్ కమిటీ' రూపొందించిన డాక్యుమెంటరీని కూడా షా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆయన పంచుకున్నారు. నక్సలైట్ల హింసను, భావజాలాన్ని దేశంలో రూపుమాపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఈశాన్య మిలిటెంట్ల మాదిరిగానే హింసను విడనాడాలని, ఆయుధాలు విడనాడి లొంగిపోవాలని నక్సలైట్లకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. అని అన్నారు. మీరు మా మాట వినకుంటే నక్సలైట్లను పూర్తిగా అంతమొందించే ఆపరేషన్ ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 31, 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

**త్వరలో సంక్షేమ పథకం:** ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ హింసాత్మకంగా ప్రభావితమైన ప్రజల కోసం హోం మంత్రిత్వ శాఖ త్వరలో సంక్షేమ పథకాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తోందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో హోం మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర రంగాలలో మా సంక్షేమ చర్యల ద్వారా వీలైనంత వరకు సహాయం చేస్తామన్నారు. నక్సలైట్లు తమ స్వలాభం కోసం చాలా మంది ప్రజల హక్కులను లాక్కోవడమే కాకుండా, వారిని తీవ్రంగా హింసించి చంపుతున్నారని, అందుకే ప్రజలు కూడా వారివైపు మొగ్గు చూపవద్దని సూచించారు.

# ప్రధాని తీరుపై ప్రియాంక అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే రాసిన లేఖకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వకపోవడం పట్ల ప్రియాంక గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖర్గేను ప్రధాని మోదీ అగౌరవపరిచారని, అవమానపరిచారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఉన్న గొప్ప సంప్రదాయాన్ని అత్యున్నత స్థాయిలో ఉన్న నాయకులు పాటించకపోవడం దురదృష్టకరమని అసహనం వ్యక్తం చేశారు. అంతేగాక మోదీకి బదులుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందింస్తూ ఖర్గేకు కౌంటర్ లేఖ రాయడంపై ఆమె మండిపడ్డారు. 'ఖర్గే ప్రధానమంత్రి కంటే పెద్దవారు. ఆయనను మోదీ ఎందుకు అగౌరపరిచారు? ప్రధాని మోదీకి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దలపై గౌరవం ఉంటే ఆయనే స్వయంగా ఖర్గే ఈ లేఖకు సమాధానమిచ్చేవారు. కానీ అలా కాకుండా నడ్డా ద్వారా ఆయన లేఖ రాయించారు. అందులోనూ ఖర్గేను అవమానపరిచారు. 82 ఏళ్ల సీనియర్ నాయకుడిని అగౌరవపరచాల్సిన అవసరం ఏముంది? ప్రశ్నించడం, సమాధానాలు తెలియజేయడం ప్రజాస్వామ్యంలో భాగం. గౌరవం, మర్యాద వంటి విలువలకు ఎవరూ అతీతులు కాదని మతం కూడా చెబుతోంది. నేటి రాజకీయాలు విషపూరితంగా మారాయి. అయితే ప్రధాని తన పదవికి ఉన్న గౌరవాన్ని నిలబెట్టుకొని దీనికి భిన్నమైన ఉదాహరణను చూపాలి. ప్రధాని తమ పదవికి ఉన్న స్థాయిని దృష్టిలోపెట్టుకొని సీనియర్ నాయకుడికి సమాధానం ఇచ్చి ఉంటే ఆయనకు విలువ ఉండేది. ఆయనపై గౌరవం పెరిగేది. ప్రభుత్వంలో అత్యున్నత స్థానాల్లో ఉన్న నాయకులు ఈ గొప్ప సంప్రదాయాలను తిరస్కరించడం దురదృష్టకరం' అని ప్రియాంక మండిపడ్డారు. కాగా ఇటీవల బీజేపీ నేతలు, ఎన్డీఏ మిత్రపక్షాలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మోదీకి ఖర్గే లేఖ రాసిన విషయం తెలిసిందే. లేఖ రాశారు. దీనిపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ రాహుల్ గాంధీని విఫల నాయకుడిగా అభివర్ణించారు. గతంలో రాహుల్ ప్రధానిని ఇదేవిధంగా అవమానపరచలేదా? అని ప్రశ్నించారు. 'మోదీపై సోనియాగాంధీ 'మృత్యుబేహారీ' అని అవమానకర వ్యాఖ్యలు చేయలేదా? అప్పుడు కాంగ్రెస్ రాజకీయ నైతికతను మరిచిపోయిందా? గత ఐదేళ్లలో ప్రధానిని మీ నేతలు 110 సార్లు అవమానించారు. ఎన్నికల్లో విజయం సాధించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడిని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తోంది' అంటూ పేర్కొన్నారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

**అమరావతి,సెప్టెంబరు 20 (ఆంధ్రపత్రిక):** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువ ఉంటుందన్న ఆయన.. తక్కువ ధరకు వస్తుందని ఎలా కొంటారని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లడ్డూ ప్రసాదంపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని.. ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని చాలా మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తితిదేలో ప్రక్షాళన చేపట్టామని పవన్ తెలిపారు. ఫిర్యాదులు వస్తున్నా.. తితిదే గత ఛైర్మన్, ఈవో పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రతను దెబ్బతీశారని మండిపడ్డారు. ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటమాడితే సహించబోమన్నారు.

## రేపూడి గ్రామ సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మానందరెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు



**ఎ.కొండూరు ,సెప్టెంబరు 20(ఆంధ్రపత్రిక) :** తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు శుక్రవారం తూర్పు మాధవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభ కార్యక్రమం ముగిసిన అనంతరం రేపూడి గ్రామ మాజీ సర్పంచ్ కఠారు కోటేశ్వరరావు రేపూడి యుపి పాఠశాలకు వెళ్లే రహదారి పైపులైన్లు పగిలిపోయి నీటిగుంటలు ఏర్పడి విద్యార్థులు ప్రజలు నడవడానికి తీవ్ర అసౌకర్యంగా మారిందని చెప్పడంతో ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస రావు స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించిన అనంతరం రేపూడి గ్రామ సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మానందరెడ్డి వారి స్వగృహంలో కొద్దిసేపు కూర్చొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా వజ్రాల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీతోనే ప్రారంభమైందని పార్టీలో చురుకైన నాయకుడిగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేశానని పార్టీలో పలు పదవులు స్వీకరించి జిల్లా స్థాయిలో అప్పట్లో మంచి గుర్తింపు పొందానని అప్పటి తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తనను పక్కకు పెట్టారని తెలియజేశారు. తాను పార్టీ మారినప్పటికీ ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నానని గ్రామాభివృద్ధికి తమరు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావును కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం గ్రామ సీమ ల అభివృద్ధికి అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. వీరి కలయిక ద్వారా భవిష్యత్తులో రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయోనని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ వాసం మునియ్య, మలమంటి ఏలియా బాబు, దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి. ప్రాణదాతగా నిలవండి

### మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ బ్లడ్ డోనర్స్ మెకానిక్ షేక్ జాను, వేముల ప్రసాద్



**తిరువూరు, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** తిరువూరుబోసు బొమ్మ సెంటర్ కళ్యాణి నర్సింగ్ హోమ్ తాళ్లూరి రామ కోటేశ్వరరావు) హాస్పటల్ లో మధిర రోడ్డు 15వ వార్డు ఇందిరా కాలనీకి చెందిన కొంగల వెంకటరమణ అనే గర్భిణి డెలివరీ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ మూడు ప్యాకెట్లు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ని ఫోన్లో సంప్రదించారు వెంటనే స్పందించిన ప్రసాద్ గ్రూప్ సభ్యులైన షేక్ జాను, వేముల ప్రసాద్ ( తెలంగాణ రాష్ట్రం ,తల్లాడ మండలం. వెంకటగిరి గ్రామం) కు తెలపగా హాస్పిటల్ కి వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్ , బి.వి.ఆర్, కొర్రపూల నరసింహారావు (సూర్య హెయిర్ స్టైల్ బైపాస్ రోడ్డు), వాసం మురళి, రిపోర్టర్లు మడిపల్లి రాంబాబు, ఎం నరేష్ పాల్గొన్నారు. అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి రక్తదానం చేసిన షేక్ జాను, వేముల ప్రసాద్ కి కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, వెంకటరమణ కుటుంబ సభ్యులు,డాక్టర్ తాళ్లూరి రామకోటేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## లోచర్ల పరమేశ్వర్ భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పిన పెడన శాసన సభ్యులు కాగిత



**కృత్తివెన్ను ,సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి మునిపేడ వస్తూ మచిలీపట్నంలో వాహన ప్రమాదంలో మృతి చెందిన లోచర్ల పరమేశ్వర్ ( 26 ) భౌతిక దేహాన్ని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగిత కృష్ణా ప్రసాద్ వెంట టీడీపీ మండల అధ్యక్షులు ఒడుగు తులసి రావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, గ్రామ టీడీపీ నాయకులు ఆదినారాయణ, గంటా రాంబాబు, దాసరి నవీన్, గంటా బాల మురళి కృష్ణ తదితరులు మృతుని కుటుంబం కు ధైర్యం చెప్పారు. ఘనంగా నివాళులు అర్పించారు.మృతుడు పరమేశ్వర్ కృత్తివెన్ను మండల సీనియర్ జర్నలిస్ట్ కడపాల నాగ ఈశ్వర్ మేనల్లుడు కావడంతో కృత్తివెన్ను, బంటుమిల్లి మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## కుంటముక్కలలో ఇది మంచి ప్రభుత్వ




**మైలవరం, సెప్టెంబరు 20: (ఆంధపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలో మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపుమేరకు అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ, ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్, ఎంపీటీసీ సంది పాము జయలక్ష్మి, సుగవాసి శ్రీహరి, లంక నాగేశ్వరరావు, ఎడవల్లి వెంకటేశ్వరరావు, గంట రాజేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కొత్త తరం పంట సంరక్షణ, ప్రత్యేక మొక్కల పోషకాహార ఉత్పత్తులను విడుదల చేసిన శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్




**కర్నూలు,సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక):** డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్యొక్క విభాగం, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్, తమ నూతన పంట రక్షణ మరియు స్పెషాలిటీప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను విడుదల చేసింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని హెూటల్ మినర్వా గ్రాండ్ , విజయవాడ లో ఈ కార్యక్ర మం జరిగింది, ఈ వినూత్న పరిష్కారాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖఛానెల్ భాగస్వాములు హాజరయ్యారు.తన క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను బలోపేతంచేయడానికి, ప్రపంచంలో ఆవిష్కరణలతో రాణిస్తున్న కంపెనీల భాగస్వామ్యంతో కలిసి శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్ మరియు శ్రీరామ్ ట్రెక్చర్‌లనువిడుదల చేసింది. ఈ శక్తివంతమైన క్రిమిసంహారకాలు వరుస పంటలు మరియు ఉద్యాన పంటలలో ఎక్కువగా కనిపించే రసం పీల్చే మరియు ఆకు నమిలే పురు గుల నుండి మెరుగైన పంట రక్షణను అందించడానికిపేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. ప్రతిఘటన అభివృద్ధిని తగ్గించడానికి రూపొందించబడిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను మరియు అధికదిగుబడులను ప్రోత్సహిస్తాయి.స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్(SPN) విభాగంలో, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ శ్రీరామ్ప్రోటోబజంను పరిచయం చేసింది, ఇది యునైటెడ్ స్టేట్స్ నుండి పేటెంట్ పొందిన డెలివరీ టెక్నాలజీ 'నానో లిక్విడ్ టెక్నాలజీ'ని చేర్చడం ద్వారా అభివృద్ధి చేయబడిన విప్లవాత్మక ఉత్పత్తి. దాని విశేషమైనపనితీరుతో, శ్రీరామ్ ప్రోటోబజం వేగంగామెరుగైన ప్రభావాన్ని నిర్ధారిస్తుంది, సాగుదారులకు మెరుగైన లాభాలను అందిస్తుంది.శ్రీరామ్ డ్రిప్ ఇట్ వెజిటబుల్స్, కూరగాయలకు పూర్తి పోషకాహార పరిష్కారం, ఇది గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని హామీ ఇచ్చారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బిజినెస్ హెడ్ శ్రీ సంజయ్చాబ్రా మాట్లాడుతూ, " వ్యవసాయ ఆవిష్కరణలసరిహద్దులను శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్అధిగమిస్తూనే ఉంది, ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు పెంపకందారులను వారిఅభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నడిపే అత్యాధునిక పరిష్కారాలతో సాధికారత కల్పించడానికి కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఉన్నాయి" అని అన్నారు.

## జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్ 2024' ప్రారంభం




**విజయవాడ, సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక):** చేతితో తయారు చేసిన రగ్గుల తయారీలో జైపూర్ రగ్స్ ప్రపంచంలోనే అతిపెద్దదని, 'రగ్ ఉత్సవ్ 2024' తో మళ్లీ మీ ముందుకు వస్తున్నామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఇది గ్రామీణ భారతీయ హస్తకళాకారుల కళాత్మకతకు ఒక వేదిక అన్నారు. చేతితో తయారు చేసిన తివాచీలు, రగ్గులు ఈ ఉత్సవంలో ఉంటాయన్నారు. ఢిల్లీ, ముంబై, పూణే, జైపూర్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, సూరత్తో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో కలవన్నారు. గత ఏడాది ఉత్సవం అత్యుత్తమ విజయాన్ని సాధించిందన్నారు. ఆన్‌లైన్‌తో సహా భారతదేశంలోని అన్ని జైపూర్ రగ్స్ స్టోర్‌లలో పదిహేను కోట్ల విక్రయాలు చేశామన్నారు. ఈ ఏడాది యాభై కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. జైపూర్ రగ్స్ రూ. 975 కోట్ల టర్నోవర్‌తో ఉందన్నారు. పూణె, లండన్‌లలో కొత్త స్టోర్‌లను విజయవంతంగా ప్రారంభించిన అద్భుతమైన ఆర్థిక సంవత్సరం నుంచి తాజాగా జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ స్ఫూర్తితో మరోసారి హృదయాలను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భారతదేశం, మిలన్, దుబాయ్, రష్యా, చైనా తదితర ప్రదేశాలలో 17 స్టోర్‌లతో.. ఇప్పుడు భారతదేశంలో ప్రత్యేకంగా నెల రోజుల పండుగ నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రగ్ ఉత్సవ్‌లో ఐదు వేలకు పైగా రగ్గులలో ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కటి సంప్రదాయం, సంస్కృతి, హస్తకళ ప్రత్యేక కథను తెలియజేస్తుందని పేర్కొన్నారు. మొట్టమొదటిసారి జైపూర్ రగ్స్ కళాత్మకతకు ప్రసిద్ధి చెందిన 'మంచహా' సేకరణపై ప్రత్యేకమైన డీల్‌ను అందిస్తున్నాని పేర్కొన్నారు. ఈ రగ్ ఉత్సవంలో పాల్గొనే వారు జైపూర్ రగ్స్ గూడీస్‌ను గెలుచుకునే అవకాశం కలదన్నారు. గేమ్‌లలో పాల్గొనవచ్చన్నారు. జైపూర్ రగ్స్ ప్రసిద్ధ సేకరణలు బోల్డ్, కాంటెంపరరీ 'కాంటౌర్', 'జెనెసిస్' నుంచి 'హసీండా', 'ఇమారా', 'జైపూర్ వుండర్‌కమ్మర్' తదితర విభిన్న శ్రేణి డిజైన్‌లను ప్రదర్శిస్తుందని తెలిపారు. 'కస్బా', 'మిథోస్' పౌరాణిక ఆకర్షణతో సహా ప్రతి సేకరణ ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆఫర్‌లతో అందుబాటులో ఉంటాయన్నారు.

## సెయింట్-గోబైన్ జిప్రోక్ ఇండియా 2024 ప్రపంచ నైపుణ్యాల పోటీలో విజేతగా నిలిచేందుకు గౌహర్ బిలాల్కు మద్దతు





**విశాఖపట్నం, సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక):** నిర్మాణ పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా, భారతదేశంలోని యువతకు నైపుణ్యం కల్పించడం అనేది జిప్రోక్ ఇండియా యొక్క మిషన్లో ముందంజలో ఉంది. స్కిల్ ఇండియా ఇనిషి యేటివ్ పై ఆసక్తిలో భాగంగా, ఫ్రాన్స్‌ని లియోన్లో జరిగే 2024 ప్రపంచ నైపుణ్యాల పోటీలో భారతదేశానికి సగర్వంగా ప్రాతినిధ్యం వహించే కాశ్మీర్లోని బారాముల్లాకు చెందిన ప్రతిభావంతుడైన యువ ప్రొఫెషనల్ గౌహర్ బిలాల్ను స్పాన్సర్ చేయడం కోసం జిప్రోక్ ఇండియా ఉత్సాహంగా ఉంది. స్కిల్ ఇండియా ఇనిషియేటివ్లో భాగంగా, నిర్మాణ రంగంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన దృశ్యాన్ని మార్చేందుకు సెయింట్-గోబెన్ జిప్రోక్ ఇండియా కట్టుబడి ఉంది. ప్రభుత్వ సంస్థలు మరియు పరిశ్రమల ప్రముఖుల భాగస్వామ్యంతో, ప్రతిభను పెంపొందించడానికి మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం అవకాశాలను సృష్టించడానికి జిప్రోక్ ఇండియా మార్గదర్శకత్వం వహిస్తోంది. 2013లో స్థాపించబడినప్పటి నుండి, జిప్రోక్ జిప్సమ్ అకాడమీ డ్రై వాల్ మరియు ప్లాస్టరింగ్ రంగాలలో నైపుణ్యాభివృద్ధిని స్థిరంగా నడిపిస్తోంది. 1,800 మంది అభ్యర్థులకు అకాడమీ శిక్షణ నిచ్చింది, భారతదేశంలో 1,400ం మరియు అంతర్జాతీయంగా 25ం మంది అభ్యర్థుల ప్లేస్మెంట్లు సులభతరం చేసింది మరియు 52 మంది వ్యక్తులకు వ్యవస్థాపకులుగా మారడానికి సాధికారత ఇచ్చింది. కాశ్మీర్లోని బారాముల్లాలోని ఒక చిన్న పట్టణం నుండి, గౌహర్ యొక్క ఆశయం అతన్ని అనంత్నాగ్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ చదువుల నుండి జిప్రోక్స్ అకాడమీలో పరివర్తన అనుభవానికి దారితీసింది. వరల్డ్ స్కిల్స్ ప్రోగ్రామ్పైపు అతని అడుగు ఒక మలుపు, అసాధారణమైన శిక్షణ మరియు అంతర్జాతీయ అవగాహనకు అవకాశమిచ్చింది. మహారాష్ట్రలోని వాడాలోని జిప్రోక్ అకాడమీలో గౌహర్ శిక్షణలో చురుకుదనం, దృఢత్వం, ఫినిషింగ్, కొలవడం మరియు త్వరగా ఆలోచించడం వంటి వాటిపై దృష్టి సారించే కఠినమైన 9 నెలల కార్యక్రమం. జిప్రోక్ అందించిన సంపూర్ణ మద్దతు, వసతి, పోషకాహారం మరియు ఆరోగ్య సంరక్షణతో సహా అతని నైపుణ్యాలను మరియు మొత్తం శ్రేయస్సును మరింత మెరుగుపరిచింది. తన అనుభవాలపై స్పందిస్తూ, గౌహర్ "జిప్రోక్ నాకు సాంకేతిక నైపుణ్యాలను అందించడమే కాకుండా, నా కలలను సాకారం చేసుకునే విశ్వాసాన్ని కూడా అందించింది. జమ్మూ , కాశ్మీర్లోని నా కమ్యూనిటీకి ఆధునిక నిర్మాణ పద్ధతులను తీసుకురావాలని మరియు వారి అభిరుచులను అనుసరించేలా ఇతరులను ప్రేరేపించాలని నేను నిశ్చయించుకున్నాను" అని అన్నారు.మేనేజింగ్ డైరెక్టర్ - జిప్రోక్ బిజినెస్, సుదీప్ కోల్టే, ఈ ఇనిషియేటివ్ పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించిన గౌహర్ బిలాల్కు మద్దతు ఇవ్వడం మాకు చాలా గర్వంగా ఉంది. అతని అంకితభావం మరియు అభిరుచి, మేము జిప్రోక్ ఇండియాలో గౌరవించే విలువలకు ఉదాహరణ. ఈ స్పాన్సర్షిప్ ప్రపంచ-స్థాయి ప్రతిభను పెంపొందించుకోవడంలో మా నిబద్ధతను హైలైట్ చేయడమే కాకుండా ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా స్థానిక ప్రతిభకు ఉన్న శక్తిపై మా నమ్మకాన్ని కూడా ప్రదర్శిస్తుంది. సరైన వనరులు మరియు సహకారంతో ప్రతిభను పెంపొందించుకుంటే ఏమి సాధించవచ్చునేదానికి గౌహర్ ప్రయాణం ఒక స్ఫూర్తిదాయకమైన నిదర్శనం, మరియు అతను ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున మేము అతని వెనుక నిలబడటానికి సంతోషిస్తున్నాము.జిప్రోక్ ఇండియా యొక్క కార్యక్రమాలు సాంప్రదాయ సాంకేతిక శిక్షణకు మించి విస్తరించి ఉన్నాయి, నిర్మాణ పరిశ్రమలో తదుపరి తరం నాయకుల ను ప్రోత్సహించడం మరియు ఉన్నతీకరించడం వంటి విస్తృత దృష్టిని కలిగి ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధికి వారి నిబద్ధత కేవలం జ్ఞానాన్ని అందించడమే కాదు, ప్రపంచ వేదికపై ప్రతిష్ఠను సాధించడానికి భారతీయ ప్రతిభకు సాధికారతనిస్తుంది. వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్లో గౌహర్ వంటి నిపుణులు పాల్గొనడం అటువంటి అవకాశాల ద్వారా అన్లాక్ చేయగల అద్భుతమైన సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది.ప్రతిభను పెంపొందించడంలో మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం అవకాశాలను సృష్టించడంలో జిప్రోక్ ఇండియా అగ్రగామిగా ఉంది. వ్యక్తులు రాణించడానికి అవసరమైన నైపుణ్యాలతో సాధికారత కల్పించడమే మా నిబద్ధత. మా వెబ్సైట్ https://www.gyproc.in/about-gyproc-skill-initiativesను సందర్శించడం ద్వారా జిప్రోక్ ఇండియా యొక్క విస్తృతమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకోండి లేదా మరింత సమాచారం కోసం నేరుగా 7666692307, 99672290718 ను సంప్రదించండి. ఆసక్తి గల అభ్యర్థులు స్కిల్ ఇండియా డిజిటల్ పోర్టల్ ద్వారా నైపుణ్య కోర్సులు మరియు పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు లేదా అధీకృత శిక్షణా కేంద్రం అందించిన ఆన్లైన్ దరఖాస్తు ఫారమ్ను పూరించడం ద్వారా NSDC కోర్సు కోసం నమోదు చేసుకోవచ్చు. అధీకృత కేంద్రాలలో కొనుగోలు చేయడానికి ప్రాస్పెక్టస్లు కూడా అందుబాటులో ఉన్నాయి. మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి మరియు ప్రపంచ వేదికపై గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి ఈ అవకాశాన్ని కోల్పోకండి.సెయింట్-గోబైన్ గురించితేలికైన మరియు స్థిరమైన నిర్మాణంలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉన్న సెయింట్-గోబైన్ నిర్మాణ మరియు పారిశ్రామిక మార్కెట్ల కోసం మెటీరియల్స్ మరియు సేవలను డిజైన్ చేస్తుంది, తయారు చేస్తుంది మరియు పంపిణీ చేస్తుంది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ భవనాల పునరుద్ధరణ, తేలికపాటి నిర్మాణం మరియు పరిశ్రమ యొక్క డీకార్బనైజేషన్ కోసం దాని సమగ్ర పరిష్కారాలు నిరంతర ఆవిష్కంణ ప్రక్రియ ద్వారా అభివృద్ధి చేయబడ్డాయి మరియు స్థిరత్వం మరియు పనితీరును అందిస్తాయి. ఈ గ్రూప్ యొక్క నిబద్ధత దాని ఉద్దేశ్యం, "ప్రపంచాన్ని మెరుగైన గృహంగా మార్చడం" తో మార్గనిర్దేశం చేయబడింది.

## రేషన్ డీలర్ సమావేశంలో వినుకొండ తాసిల్దార్



**వినుకొండ, సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక):** 20.09.2024 న తహశీల్దారు, వినుకొండ వారు రేషన్ షాపు డీలర్ల తో మీటింగ్ ఏర్పాటు చేసియున్నారు. సదరు మీటింగ్ నందు ప్రతి ఒక్క కార్డుదారునకు రేషన్ సరుకులు ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఎటువంటి ఆటకములు లేకుండా అందాలని ఈ విషయములో ఎవరిని ఉపేక్షించేది లేదని, కార్డుదారుల నుండి ఏమైనా ఫిర్యాదులు వచ్చినచో వారిపై తగు చర్యలు తీసుకొనబడినని తెలియజేసియున్నారు .

## రుణాల రీషెడ్యూలింగ్ దరఖాస్తుల తక్షణ పరిష్కారం

**- 615 ఖాతాలకు సంబంధించి రూ. 51.37 కోట్లకు రీషెడ్యూలింగ్**

**జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**



**విజయవాడ, సెప్టెంబర్ 20( ఆంధ్ర పత్రిక):** భారీ వర్షాలు, వరదలతో నష్ట పోయిన ప్రజల నుంచి వస్తున్న రీషెడ్యూల్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని.. బ్యాంకు బ్రాంచ్‌లతో పాటు సబ్ కలెక్టరేట్‌లోని ఫెసిలిటేషన్ కేంద్రం ఈ విషయంలో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.శుక్రవారం పురోగతిని చూస్తే 615 ఖాతాలకు సంబంధించి రూ. 51.37 కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసినట్లు వెల్లడించారు. అదే విధంగా కొత్త రుణాల కోసం వస్తున్న దరఖాస్తులను కూడా వేగవంతంగా స్క్రుటినీ చేస్తూ మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా 340 ఖాతాలకు రూ. 3.41 కోట్ల మేర రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 120 ఖాతా లకు 30 లక్షల మేర వినియోగ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. బాధిత ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో బ్యాంకింగ్ సేవలు అందించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని.. ప్రజలు కూడా ఈ ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సృజన సూచించారు.

## ప్రపంచ ప్రమాణాల దినోత్సవం



**విజయవాడ, సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక):** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ బ్రాంచ్ కార్యాలయంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం 2024 సందర్భంగా BIS స్టాండర్డ్ క్లబ్ పాఠశాలల విద్యార్థుల కోసం BIS సర్టిఫైడ్ ఉత్పత్తుల ఎక్స్పోను నిర్వహించింది. BIS విజయవాడ సీనియర్ డైరెక్టర్ మరియు హెడ్ M.A.J వినోద్ ఎక్స్ పోను ప్రారం భించా రు. ఎక్స్పో స్టాల్లో 50 రకాలకు పైగా ISI-మార్క్మరియు BIS-CRS-మార్క్ ఉన్న ఉత్పత్తులను విద్యార్థులకు ప్రదర్శించారు.ఎక్స్పో సందర్భంగా వివిధ ఉత్పత్తులకు సంబంధించిన భారతీయ ప్రమాణాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ స్టాల్స్ స్టూడెంట్స్ కు నాణ్యత, ISI-మార్క్ చేయబడిన ఉత్పత్తుల గురించి మరియు మన రోజువారీ జీవితంలో ప్రతిరోజూ ఎలా ఉపయోగించబడుతున్నాయి అనే దాని గురించి మరింత తెలుసుకోవడానికి సహాయపడతాయి.3 స్టాండర్డ్ క్లబ్ పాఠశాలల నుండి సుమారు 120 మంది విద్యార్థులు ఎక్స్పో కోసం BIS విజయవాడ శాఖను సందర్శించారు. సందర్శించిన విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాప కులకు వివేక్వర్ధన్ రెడ్డి సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ పూర్తి వివరాలతో అవగాహన కల్పిస్తూ వివరించారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం 2024 వేడుకలు మరియు స్వచ్ఛతా హి సేవా 4.0 ప్రచారంసందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన మరియు డ్రాయింగ్ పోటీలు వంటి కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు స్వచ్ఛతా ప్రతిజ్ఞ కూడా చేశారు, ఈ కార్యక్రమంలో అనేక గవర్నమెంట్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులతో పాటు బిఐఎస్‌కి సంబం ధించిన అధికారులు భవన్ నారాయణ మరియు కృష్ణవీర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు




**గుంటూరు : సెప్టెంబర్ 20( ఆంధ్రపత్రిక ):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన 6 అధ్యాపకులు వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కే.వెంకట రావ్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభానికి చెందిన ప్రొఫెసర్ టీ.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు 2023 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసింది.

అందులో భాగంగా రీసెర్చ్ వర్క్, రీసెర్చ్ పబ్లికేషన్స్, హెచ్ ఇండెక్స్, సైటేషన్స్, రీసెంట్ పబ్లికేషన్స్, ఇతరత్రా పబ్లికేషన్స్‌లలో ఈ 6 అధ్యాపకులు ప్రచురించిన పేపర్లన్నింటిని కూడా పరిగణలోనికి తీసుకుని వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో గుర్తించారని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 6గురు ప్రొఫెసర్ లకు నగదు బహుమతులు అందించి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి చందు జనార్ధన్



**తిరువూరు సెప్టెంబర్ 20 (ఆంధ్ర పత్రిక):** రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ ను శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్య దర్శి చందు జనార్ధన్ విజయవాడక్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) మండలంలోని మిన్నెకల్లు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలు బలంగా ఉంటేనే గ్రామాలు, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ లిఇది మంచి ప్రభుత్వంలి “ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగాయి. సంతమాగులూరు మండలం, మిన్నేకళ్ళు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందని రాష్ట్ర మంత్రి రవికుమార్ చెప్పారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు. 40 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని ప్రకటించారు. అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.మూడు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్



ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశాం, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని తెలిపారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో అమ్మ క్యాంటీన్లను మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత ప్రారంభించారన్నారు. అతి తక్కువ ధరకే పేదలకు పట్టెడన్నం పెట్టే మంచి కార్యక్రమాన్ని తదుపరి వచ్చిన ప్రభుత్వం చక్కగా కొనసాగిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారని వివరిచారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ నిరంతరాయంగా ఇస్తామన్నారు. మిన్నేకళ్ళు గ్రామానికి రూ.4.20 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. సంకల్పం, చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే అనేక విజయాలు సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మెగా డి ఎస్ సి విడుదల చేయడం పింఛన్లను ప్రభుత్వం సమర్ధంగా పంపిణీ చేసిందన్నారు. భారీ వర్షాలు, గోదావరి, కృష్ణా నది వరదలతో గ్రామాలలోని వందల ఇల్లు జలదిగ్బంధంలో చిక్కుకుంటే సీఎం పది రోజులు బస్సులోనే ఉండి యంత్రాంగానికి స్ఫూర్తినిచ్చారన్నారు. ప్రకృతి విపత్తు ప్రభావాన్ని తగ్గించి యంత్రాంగం సమర్ధంగా పని చేసిందని వివరించారు. బాపట్ల జిల్లాలో 30 వేల మంది నిరాశ్రయులైతే సహాయక చర్యలు అందించడంలో వెనుకాడ లేదన్నారు. ఎలాంటి ప్రాణ హాని లేకుండా, అంటు వ్యాధులు ప్రభలకుండా 24 గ్రామాలకు తక్షణమే విద్యుత్ ఇచ్చామన్నారు. ఐదు గంటల్లోనే తాత్కాలిక రహదారులను పునరుద్ధరించామన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పరిపాలనలో నిమగ్నమయిందని చెప్పారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల కొరకు ప్రతి సోమవారం ఒక మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించాలని ఆర్డీవో ను ఆదేశించారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు తొవ్వుకుంటే ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ పథకం కింద రూ.15 వేలు నగదు అందజేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, ఎండిఓ లక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు, ఎంపీపీ యలమంద, సర్పంచ్ ఎం గోవిందమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు వేగవంతం చేయాలి: ఏవో

**- ఖరీఫ్‌కు సెప్టెంబర్ 25తో ముగియనున్న ఈ పంట నమోదు**

**- ప్రభుత్వ సహకారానికి ఈ పంటను మొదట తప్పనిసరి**



**వేటపాలెం, సెప్టెంబర్ 20 (ఆంధ్ర పత్రిక):** ఈ పంట నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రామన్నపేట రెండవ రైతు సేవా కేంద్రంలో ఏఈఓ, వీఐఏ, విహెచ్ఏ లతో సమావేశం నిర్వహించి ఖరీఫ్ పంట సీజన్ జరుగుతున్నందున రైతులకు ఈ పంట వల్ల లాభాలను తెలియజేసి త్వరితగతిన ఈ పంట, ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే ఈ పంట నమోదుకు సెప్టెంబర్ 25 తో ముగియనుందని రైతులకు తెలియపరచాలన్నారు. ఈ సందర్భంగా రైతులను ఈ పంట నమోదుకు వ్యవసాయ సహాయకులకు సహకరించి నమోదును నూరు శాతానికి పెంచవలసిందిగా కోరారు. రైతులకు ప్రభుత్వపరంగా ఎలాంటి సేవలు అందాలన్నా, సాయం పొందాలన్నా ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. అలాగే సమావేశంలో పొలం పిలుస్తుంది, పంట కోత ప్రయోగం గురించి, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ గురించి చర్చించడం జరిగింది అన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు



**బాపట్ల సెప్టెంబర్ 20 ఆంధ్రపత్రిక :** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదనీ జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో గురువారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి “బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే” వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి కార్యకలాపాలు ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు, శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందన్నారు. అందువల్ల జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గత రాత్రి నిర్వహించిన “స్పెషల్ డ్రైవ్” లో మొత్తం 81 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరిని సంబంధిత న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇకపై కూడా ఈ విధానాన్ని కఠినంగా అమలు చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాబాలు, ఫ్యామిలీ రెస్టారెంట్లు, హోటల్లు ఇతర అనుమతి లేని ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. వాటి నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది వారి పరిధిలోనే బహిరంగ ప్రదేశాల పై నిఘా ఉంచాలన్నారు. ఆ ప్రదేశాలలో గస్తీ/పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఉండాలన్నారు. విజిబుల్ పోలింగ్, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించే సమయాలలో ప్రజలతో మమేకమై ఆ పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలుసుకోవాలన్నారు. తద్వారా ఆ ప్రదేశాల పై నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయవచ్చునన్నారు. జిల్లా ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు గురించిన సమాచారం తెలిసిన యెడల దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు, (లేదా) డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

# విజయవాడ దక్షిణ ఎసిపిగా బాధ్యతలు తీసుకున్న ఉడతా బంగారు రాజు



**విజయవాడ సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) : విజయవాడ** దక్షిణ ప్రాంత ఎసిపిగా ఉడతా బంగారు రాజు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు అవినీతి నిరోధక శాఖలో డిఎస్పిగా పనిచేసిన బంగారు రాజును ప్రభుత్వం ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా విజయవాడ కమీషనరేట్ కు బదిలీ చేసింది. వివాదారహితంగా, స్నేహపూర్వకంగా, నిష్పక్షపాతంగా, పనిచేసే రాజుకు ప్రతీ చోటా బాధితులకు న్యాయం చేస్తారని, ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇస్తారన్న పేరుంది. నగరంలో అత్యంత కీలకంగా, విఐపిల నివాస ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ఈ ఏరియాల కృష్ణ లంక, సూర్యారావు పేట, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉంది. సర్వీసు తొలి రోజుల్లో పెనమలూరు, సింగ్ నగర్, సూర్యారావు పేట, కృష్ణా లంక, కొత్తపేట, ఇబ్రహింపట్నంలలో ఎస్ఐగా , నగరంలో ట్రాఫిక్ ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు శిక్షణ కళాశాల లలో పనిచేసి పదోన్నతిపై ఏలూరు సిఐగా వెళ్లారు. మైలవరం, విజయవాడ రైల్వే స్టేషన్ లలో సిఐగా పనిచేస్తూ మరో సారి పదోన్నతిపై ఎసిబిలో డిఎస్పిగా విధులు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్ ఐగా తొలి సైబర్ నేరస్తుడుగా ప్రసిద్ధి నొందిన కోలా కృష్ణ మోహన్ కేసును ఒక కొలిక్కి తెచ్చారు. ఏలూరు సిఐ గా వున్నప్పుడు జరిగిన 3 హత్య కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా చేసారు. రైల్వే సిఐగా రూ.70 లక్షల విలువైన బంగారం రికవరీ చేసి డిజిపి నుండి రివార్డులు అందుకున్నారు. మైలవరం సిఐగా ఉత్తమ ఇన్స్ స్పెక్టర్ అవార్డు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన జోన్ పరిధిలోని సిబ్బందితో మాట్లాడుతూ యువత, విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తూ వారు గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలన్నారు. రౌడీ కార్యకలాపాలు మానుకోలేని వారిని కౌన్సిలింగ్ ద్వారా మార్చడం తన ముఖ్య విధిగా భావిస్తున్నానని, అందుకు సిబ్బంది సహకరించాలని కోరారు.

# అమరావతిపై దుష్ప్రచార కట్టడికి ప్రత్యేక యాక్ట్ తీసుకురండి

**అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య విజ్ఞప్తి**

**విజయవాడ సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** అమ్మ లాంటి ప్రజా రాజధాని అమరావతి పై దుష్ప్రచారం చేసేవారిని అదుపు చేసేందుకు, అరెస్టు చేసి జైళ్ళలో పెట్టేందుకు అమరావతి పై ప్రత్యేక జివో కానీ, యాక్ట్ కానీ తీసుకురావాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మూడు రాజధానుల ముక్కలాటను ఐదున్నర కోట్ల మంది ప్రజలు తిరస్కరించినా, మూడు ముక్కల వైకాపా పార్టీని బొంద పెట్టినా, ఇప్పటికీ మూడు రాజధానుల గూర్చి మాట్లాడుతూ అమరావతి కమ్మరావతి, అమరావతి భ్రమరావతి, అమరావతి మునిగి పోయింది, రాజధానికి ప్రపంచ బ్యాంకు నిధులు ఇవ్వటానికి నిరాకరించింది అంటూ విష ప్రచారం చేస్తున్నారన్నారు. వైకాపా సోషల్ మీడియా, వైకాపా అధికార మీడియా, అందులో కొంత మంది పెయిడ్ ఎనలిస్టులు రాజధానిపై విషం కక్కటం మానలేదు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చే సొమ్ముతో రాజధాని అమరావతిని రాజకీయం చేయటం అదే పనిగా పెట్టుకున్నారని చెప్పారు. రాష్ట్ర రాజధానిపై నిందలు వేయటం ఏపీలోనే జరుగుతుందన్నారు. పైగా పక్క రాష్ట్రాల్లో కుర్చొని ఏపీ రాజధానిపై అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్న వాళ్ళపై కేసులు పెట్టి, చట్టపరంగా చర్యలు తీసుకునేలా యాక్ట్ కానీ, జివో కానీ తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అబద్ధపు ప్రచారాన్ని, తప్పుడు రాతలను, తప్పుడు కూతలను అదుపు చేయకపోతే, ప్రజల్లో తప్పుడు సమాచారం వెళ్ళి మరోసారి అమరావతికి నష్టం జరుగుతోందని అభిప్రాయపడ్డారు.

# మిరప పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



**బల్లికురవ, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండలంలోని పలు గ్రామాల్లో సాగుచేసిన మిరప పంటలను మార్టూరు ఉద్యాన శాఖ అధికారి హనుమంతు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలో చేశారు. అయితే మిరప పంట లు సాగు చేసిన రైతులందరూ ప్రతి ఒక్కరు 23వ తేదీలోగా ఈ క్రాఫ్ట్ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాఫ్ట్ నమోదు చేయించుకుంటేనే పంటలకు బీమా సదుపాయం వర్తిస్తుందని చెప్పారు.

# బల్లికురవ మండలంలో ఓ మోస్తారు వర్షం



**బల్లికురవ సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం మోస్తారు వర్షం కురుస్తుంది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని వర్షం పడడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. అయితే గత నాలుగు రోజుల నుంచి అధికంగా ఎండ కాస్తున్న వేళ ఒక్కసారిగా ఈ వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అలాగే ఈ వర్షం కారణంగా నారుమడులకు మిరప తోటలకు జీవం లభించిందని రైతులు చెప్పుకొచ్చారు.

# మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



**బాపట్ల సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల మండల స్థాయి 14 సంవత్సరముల నుండి 17 సంవత్సరముల బాల బాలికల ఆటలు పోటీలు ఎం ఈ ఓ నిరంజన్ శుక్రవారం స్థానిక మున్సిపల్ స్కూల్లో ప్రారంభించారు. ఈ పోటీలు 24 వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ బాలికల అద్దెల టిక్స్, రన్నింగ్, షాట్ పుట్, డిస్కస్, జావెలిన్, లాంగ్ జంప్, హై జంప్, రెండు కేటగిరిలో నిర్వహిస్తారని. ప్రాథమిక స్థాయి నుండి క్రీడల పట్ల సానుకూల దృక్పథంతో ఎన్నో విజయాలు సాధించి వచ్చునని, పూర్తి అంకితభావం కఠోర పరిశ్రమ వల్ల విజయ తీరాలకు చేరుకోవాలని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ఎంఈఓ.2. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడలలో పాల్గొనుట ఒక అదృష్టం అని పూర్తిస్థాయి తర్ఫీదు మరియు క్రమశిక్షణ అంకితభావంతో ప్రాక్టీస్ చేస్తే సాధించలేనిది అంటూ ఏమీ లేదని, ప్రతి ఒక్క విద్యార్థి శిక్షణతో పాల్గొంటే విజయం సాధించడం సాధ్యమని అన్నారు. మున్సిపల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనద నీఆటలలో పాల్గొనే విద్యార్థులు చదువులో కూడా చాలా తెలివి కలిగి ఉంటారని, ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి చాలా అవసరమని అన్నారు. కార్యక్రమంలో పీడీలు:కత్తి శ్రీనివాసరావు, ఎన్ టి. రాంబాబు, వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కళాశాలలో సి.ఎన్.సి మెషిన్‌పై వర్క్ షాప్




**వేటపాలెం, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సి.ఎన్.సి మెషిన్ పై వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం లోని 3, 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టెక్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని, ఈ వర్క్ షాప్ లో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టెక్ ఫోర్ సంస్థ ప్రతినిధి జీ కార్తీక్ విద్యార్థులకు ఉపయుక్తంగా సి.ఎన్.సి మిషన్ పై పలు రకాల డిజైనింగ్ వర్క్స్ ఎలా చేయాలో, ఇండస్ట్రీలలో వివిధ రకాల అప్లికేషన్స్ లను ఎలా ఉపయోగిస్తారు విపులంగా వివరించడం జరిగిందన్నారు. అనంతరం అక్రిడేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే డిజైనింగ్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలపై అవగాహన కలిగి ఉండటం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో మెకానికల్ విభా గాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మీ తులసి, ఉపాధ్యాయులు పి రాంబాబు, ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఆశ్రమ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై ఎస్ఐ అవగాహన



**వేటపాలెం, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** మండలంలోని రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్ లో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. మైనర్ బాలికలపై కామాంధుల కళ్ళు పడుతున్నాయని, తప్పు జరగకుండా ఉండాలంటేగుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై బాలికల్లో అవగాహన తప్పనిసరి అన్నారు. ఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు ఉన్న పోలీసులను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ధర్మవరం జడ్పీ స్కూల్‌కి మైక్ సెట్ అందజేత



**అద్దంకి సెప్టెంబర్ 20(ఆంధ్రపత్రిక) :** శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రొటేరియన్ సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్తు పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యంతోఅద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ అంద చేశారు ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి శ్రీనివాసరావు అధ్యక్షత ఊహించార. శ్రీనివాసరావు మాట్లాడు తూ రోటరీ సమస్త వారు పాఠశాలకు ఎపుడు ఏది అవసరమైతే అది సమకూరుస్తున్నారని అందుకు రోటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా మైక్ సెట్ డొనేట్ చేసిన దివాకరదత్తు కి శుభాకాంక్షలు తెలిపారు డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి మంచి నడవడికతో బాగా చదువుకుని తల్లితండ్రులకు గురువులకు మంచిపేరు తేవాలని పేర్కొన్నారుమలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరము పదవతరగతిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు పొందిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తామని పేర్కొన్నారు. సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు కష్ట పడి చదవాలని ధైర్యంగా సమస్యలు ఎదుర్కోవాలని పేర్కొన్నారు చందలూరి నారాయణరావు పాఠశాలతరపున రోటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు పాల్గొన్నారు

# హలో మాల చలోఒంగోలు కార్యక్రమంలో అధిక సంఖ్యలో మాలలు పాల్గొనాలని మల్లెల వెంకట్రావు పిలుపు



**అద్దంకి సెప్టెంబర్ 20(ఆంధ్ర పత్రిక):** ఈనెల 22వ తారీకు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరుగు హలో మాల చలో ఒంగోలు కార్యక్రమాన్ని జయప్రద చేయాలని మాలలకు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు మాల మహానాడు అద్దంకి నియోజకవర్గం కమిటీ అత్యవసర సమావేశం అంకం కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హలో మాల చలో ఒంగోలు కార్యక్రమంలో మాల సోదరులు అంబేద్కర్ వాదులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు %ాఎ, ఞ% రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును గౌరవ సుప్రీంకోర్టు పునః పరిశీలించి రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం సాయంత్రం 4గం. కు ఒంగోలు అంబేద్కర్ ఓపెన్ ఆడిటోరియంలో జరుగు ఉమ్మడి ప్రకాశం జిల్లా సభను జయప్రదం చేయాలని కోరారు %ంఎ ఠ% రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పు రాజ్యాంగములోని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని అన్నారు ఈ తీర్పు దేశ వ్యాప్త కోట్లాది మంది దళితుల మనోభావాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు అని అన్నారు ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు లోరివ్యూ పిటీషన్ దాఖలు చేశారు అని అన్నారు రివ్యూ పిటీషన్ నెంబరు.35466/2024.గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించి రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22న ఒంగోలు లో నెల్లూరు బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ ఆడిటోరియంలో సభ జరుగును అని అన్నారు. ఈ సభలో మాల సంఘాల దళిత సంఘాల జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారు కావున మాల ప్రజలు అంబేద్కర్ వాదులు క్రిమిలెయర్ తీర్పును వ్యతిరేకించే అభ్యుదయ వాదులు పాల్గొని భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు హలో మాల చలో ఒంగోలు కరపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు రాజశేఖర్ అల్లాడి ఆంజనేయులు శ్రీనివాసరావు అంకయ్య శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అసమర్థ చంద్రబాబు చెప్పేవన్నీ అబద్దాలే

## మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి

**కడప సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక)** : అసమర్థ చంద్రబాబు చెప్పేవన్నీ అబద్దాలేనని,మోసం, దగా,ప్రజా వంచనతో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి తెలుగు దేశం ప్రభుత్వం వందరోజుల పరిపాలన అట్టర్ ఫ్లాప్ అయ్యిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కమలా పురం మాజీ ఎమ్మెల్యే పి రవీంద్ర నాథ్ రెడ్డి అన్నారు శుక్రవారం నగరంలోని ఆ పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ వందరోజుల్లో చంద్రబాబు ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు వృద్ధులకు పింఛన్లు తప్ప ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు సూపర్ 6 హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.వంద రోజులకు వందరూపాయల మద్యం ఇవ్వడం జరుగుతోందని ఎద్దేవా చేశారు, సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ప్రజల సొమ్మును దోచుకోవడం అప్పులు చేయడం సిగ్గు చేటన్నారు 18 ఏళ్ళు నిండిన మహిళలకు 15 వేలు, ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం లాంటి పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు ఉచిత ఇసుక ఇస్తానని చెప్పి డబ్బులు గుంజుతున్నాడని విమర్శించారు అసమర్థ, అపద్దాల చంద్రబాబు తన వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు అమరావతి, విజయ వాడ వరద ముంపు విషయాన్ని డైవర్ట్ చేయడానికి తిరుమల లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారని నిప్పులు చెరిగారు తన సొంత హెరిటేజ్ కంపెనీ నెయ్యిని అమ్ముకొనేందుకు డ్రామా లాడుతూ తన రాజకీయ లబ్ధి కోసం శ్రీ వెంకటేశ్వర స్వామిని సైతం వాడుకుంటున్నారని ఆరోపించారు చంద్రబాబు లాంటి నీచ నికృష్టపు ముఖ్య మంత్రి బహుశా దేశంలో ఎక్కడా ఉండరని దుయ్యబట్టారు గోబెల్స్ ప్రచారం చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తే మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు




వైఫల్యాల టిడిపి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత నైతిక హక్కు ఏమాత్రం లేదన్నారు ఎందుకంటే ఈ వీ ఎం ల ద్వారా వచ్చిన ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు వందరోజుల్లోనే 40 మర్డర్లు అనేక మాన భంగాలు చేసి ప్రజల్లో అభాసు పాలైన టిడిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు ఇప్పుడు ఎన్నికలు పెట్టినా తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 175 సీట్లను గెలు స్తుందని జోస్యం చెప్పారు ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, కార్పొరేటర్ పాకా సురేష్, శ్రీరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్లు

### జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



**వేంపల్లి సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక)** :: పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) లు అన్నారు. గురువారం పట్టణంలోని జూనియర్ కాలేజ్ నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ రిబ్బన్ కట్ చేసి పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గం జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు కడుపు నింపేందుకే ఐదు రూపాయలకే టిఫిన్,అయిదు రూపాయలకు భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 అన్న క్యాంటీన్ పున ప్రారంభించి రెండో విడతలో 78 అన్నా క్యాంటీన్లను ప్రారంభించ డం జరిగిందన్నారు.అన్న క్యాంటీన్ లలో ఉదయం అల్పాహా రం,మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అయిదు రూపాయలకే పేదప్రజలకుఅందజేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ముందుం దన్నారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే విధంగా ముందుకు వెళుతుందన్నారు. దీపావళికి మహిళలకు మహిళ శక్తి కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు వారు అన్నాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,జనసేన నాయకులు,మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షోభం లోనూ సంక్షేమ పథకాలు అమలు

### జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్



**వేంపల్లి సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక)** : సంక్షోభం లోనూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలన ఇది మంచి ప్రభుత్వం గా పేరు తెచ్చుకుందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి, దాసరి రవిశంకర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ 4.000 రూపాయలు, వికలాంగులకు, దివ్యంగులకి 6000 రూపాయిలు ఒకటో వ తేదీనే ఇళ్ల వద్దనేబి బిపించన్ లబ్ధిదారులకు పింఛన్ ఇచ్చిన ప్రభుత్వం తమదే అన్నారు నిరుద్యోగ యువతకు 16.437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారని చెప్పారు పేదవాడీ నోటి వెంట ఆకలి అనే మాట వినపడ కూడదని రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 175 కు పైగా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేసి పేదవాడికి అమ్మలా ఆదరించిన ప్రభుత్వం తమద న్నారు డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారని చెప్పారు ఆగస్టు 23 న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13, 326 పంచాయతీలో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించ డం జరిగింది. రూ 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానం చేశారని చెప్పారు ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిదాతల పేర్లు పెట్టడం జరుగుతుందని చెప్పారు ప్రభుత్వ ఉద్యోగులకు 1 వ తేదినే జీతాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు ఈ కార్యక్రమం లో టిడిపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలకు తదితరులు పాల్గొన్నారు

# క్రైస్తవ సంఘాలు ఐక్యత కలిగి ఉండాలి

### నేషనల్ బిషప్ కౌన్సిల్లో చైర్మన్ కాట్రగడ్డ పిలుపు



**కడప సెప్టెంబర్ 20 (ఆంధ్ర పత్రిక)** : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రైస్తవ సంఘాలు ఐక్యత కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేషనల్ బిషప్ కౌన్సిల్ లో బిషప్ కాట్రగడ్డ పిలుపు నిచ్చారు గత గురువారం విజయవాడ సింగ్ నగర్ కాలనీ షాదిహాన ఫంక్షన్ హాల్ లో నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ మూడు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్ర,ఢిల్లీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలోప్రముఖప్రతినిధులు, నాయకులు, బిషప్పులు, హాజరయ్యారు భారతదేశంలో క్రైస్తవ ము వెనక బడి ఉందని, అందుకే క్రైస్తవులం దరూ ఏకం కావాలని, ఈ సందర్భం గా నాయకులు మాట్లాడారు, ఈ సమావేశానికి కడప జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రెవ డా మల్లెం విజయ భాస్కర్, బిషప్ కే శామ్యూల్ బాబు, బిషప్ బోనం ప్రభుదాసు, బిషప్ డేనియల్ కృష్ణదాసు, పాస్టర్ విక్టర్ పాల్. హాజరయ్యారు. అనంతరం సింగినగర్ లో బిషప్ కాట్రా గడ్డ మార్టిన్ చేతుల మీదుగా కొంతమంది వరద బాధితులకు బట్టలు పంపిణీ చేశారు అనంతరం బిషప్ బోనం ప్రభుదాసు, పల్నాడు పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయ ప్రకాష్ సింగినగర్ లోకల్ పాస్టర్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో వరద బాధితులకు, కొంతమందికి బట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్థానిక వరద బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇండిపెం డెంట్ బిషప్ కౌన్సిల్ కమిటీ స్థానిక సంఘ కాపరులు, తదితరులు పాల్గొన్నారు

# "ఫ్రై డే డ్రై డే" పాటించండి

### జిల్లా మలేరియా అధికారి పి. మనోరమ




**పోరుమామిళ్ల, ఆంధ్రపత్రిక (సెప్టెంబర్ 21)** పోరుమామిళ్ల మండలం, టేకూరుపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో ప్రతి శుక్రవారంజరుగుతున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించి, ఈ ఏరియాలో ఉన్నటువంటి, మలేరియా, డెంగ్యూ, కేసులనువారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని,పరిశీలించేందుకు జిల్లా మలేరియా అధికారి శ్ పి.మనోరమ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది,ఇందులో భాగంగా దోమకాటు వలన వచ్చు వ్యాధుల గురించి ముఖ్యంగా, మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు జ్వరము,మొదలగు, కీటక జనిత వ్యాధులపై,తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియూ, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, మరియూ వాటి ప్రదేశాలు, వాటి యొక్క నివారణ చర్యలు, గురించిప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.లేబరటరీలను సందర్శించి, యాక్టివ్, పాసివ్,రక్త నమూనాలను పరిశీలించి,రికార్డులను రిపోర్టులను, పరిశీలించడం జరిగింది, జాతీయ వ్యాధి నిరోధక టీకాలు మరియు, పీహెచ్ సీ , కానుపులు,టీబీ , లెప్రసి కేసులు,గర్భవతుల నమోదు, మొదలగు వాటిపై వైద్యసిబ్బందిని అడిగి వాటి యొక్క శాతన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించడమైనది.ప్రజలను ఉద్దేశించి జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పాటిస్తూప్రతి శుక్రవారం, డ్రై డే పాటిస్తే,ప్రతి ఇంటిలో కుడాదోమలను పుట్టకుండా నివారించ గలమని, ప్రతి వక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలని ,తెలియచేసారు. ఈ కార్యక్రమం లోటి. నరసింహా రెడ్డి, సబ్ -యూనిట్ ఆఫీసర్, పోరుమామిళ్ల, శివశంఖర్ రెడ్డి, హెచ్ ఇ ఓ, డీఎంవో , ఆఫీస్, కడప,ఆరోగ్య విద్యాధికారులు, సాదు వెంకటేశ్వర్లు, సరస్వతి, సిహెచ్ఓ నిర్మల, యూడీసీ బాలజీ ,ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంకళావతి, ఫార్మసిస్ట్ రాంప్రసాద్,ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పురంలో ప్రారంభమైన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

### -కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన భేష్...



**హిందూపురం, సెప్టెంబర్ 20 ( ఆంధ్ర పత్రిక )** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఉమ్మడి కూటమి ప్రభుత్వం నేతృత్వంలో వందరోజుల పాలన పై రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని హిందూపురంలో శుక్రవారం ప్రారంభించారు. ధర్మపురం, బోయపేట, శ్రీకంఠపురంలో టిడిపి శ్రేణులు ఉమ్మడి కుటుంబం సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి 100 రోజుల పాలన పై ప్రజలకు కరపత్రాలు అందించి వివరించారు. గత ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం అత్యంత వెనుకబడిన విధానాన్ని వివరిస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తలపెడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే తొలి సంతకంగా ప్రతి పేద వృద్ధులకు, వితంతువులకు, అవ్వ తాతలకు, వికలాంగులకు పెద్ద ఎత్తున పెన్షన్లు పెంచి మూడేళ్ల బకాయితో పాటు రూ. 7000 అందించడం దేశంలోనే ఎక్కడా జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో రూ. 1000 రూపాయలు పెన్షన్ ని పెంచడానికి ఐదు సంవత్సరాల తీసుకుంటే ఈ ప్రభుత్వము వచ్చిన తొలి రోజులోనే వెయ్యి రూపాయలు పెంచి ఆయా వర్గాల్లో ఆనందాన్ని నింపిందన్నారు. అలాగే ఇటీవల విజయవాడలో వచ్చిన వరద బీభత్సంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు బాసరగా నిలిచి ఆదుకోవడం చాలా గొప్ప విషయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు వడ్డీ అంజనప్ప,పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి షఫీవుల్లా, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, దుర్గ మంజుల,నాయకులు ప్రెస్ వెంకటేష్,అంజాద్, నిమ్మకాయల రాము, దేశాయి మురళి, దుర్గా నవీన్,షబ్బీర్, అంజి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప సెప్టెంబర్ 20(ఆంధ్ర పత్రిక)** : అతి తక్కువ ధరకు పేదల కడుపు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని.. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కడప నగరంలోని జెడ్పి కార్యాలయం, పాత బస్టాండు, మున్సిపల్ కార్యాలయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రారంభించారు. డిఆర్వో గంగాధర్ గౌడ్, కెఎంసి కమీషనర్ వై.ఓ. నందన్ లతో కలిసి.. క్యాంటీన్ లలో బోజనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు ఆకలి అవస్థలు ఉండకూడదనే ఉద్దే శ్యంతో తమ ప్రభుత్వం అధికా రం6లోకి రాగానే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో దశలవారీగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగు తోంద న్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు.. స్థానిక పేదలకు కాకుండా జిల్లా నుండి వివిజధా అవసరాల నిమిత్తం కడపకు వచ్చే పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడనున్నాయన్నారు. ఆ రోజు పేదలకు ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ అందించాలని తపించారని.. అదే ఆలోచనతో.. 2014-19 సమ యంలో చంద్రబాబు అన్న క్యాంటీన్లను తీసుకొచ్చా రన్నారు. అయితే ఆ క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసి వేయించింద న్నారు. ఎన్నికల సమయంలోనే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీని నెరవేరస్తూ కడపలో మూడు క్యాంటీన్లను ప్రారంభిం చామన్నారు. గతంలో కడప నగరానికి వచ్చే పేదలకు, కూలీలు, యాచకులకు అన్న క్యాంటీన్లు తక్కువ ధరకే అన్నం పెట్టాయని.. కానీ గత ప్రభుత్వంలో నిర్దాక్ష ణ్యంగా వీటిని మూసివేశారన్నారు. ఇప్పుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించడంపై ఎంతో మంది హర్షం వ్యక్తం చేస్తున్నారని.. రానున్న రోజుల్లో మరిన్ని క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తాం దన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, తెదేపా నాయకులు గోవర్ధన్ రెడ్డి తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఎంట్రన్స్‌లో మెరిసిన విద్యార్థికి ఘనంగా సన్మానం



**హిందూపురం, సెప్టెంబర్ 20 ( ఆంధ్ర పత్రిక )** హిందూపురం మండలం మనేసముద్రం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు కే.ప్రసాద్ రెండవ కుమారుడైన కే. విక్టర్ శ్యామ్ సన్ ఇటీవల నీట్ ఫలితాల్లో 5514 మంచి ర్యాంకు సాధించి కుప్పం మెడికల్ కాలేజీలో సీటు పొందడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మనేసముద్రం ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యార్థికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని జాతీయ స్థాయి పరీక్ష అయిన నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి సీటు పొందడం విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ అశ్వర్థ రెడ్డి మాట్లాడుతూ పట్టుదల స్వయంకృషి ఆత్మవిశ్వాసంతో ఈ విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చదువు పట్ల శ్రద్ధ కనపరుస్తూ మంచి ర్యాంకు సాధించడం స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, కృష్ణ నాయక్,భారతి, నరసింహప్ప,సునీల్, పాఠశాల చైర్మన్ సిద్ధు ,ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్ పార్టీ గిరిధర్ రవి ,గోపి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# సైన్స్ మ్యూజియం భవనాన్ని విద్యాశాఖకు అప్పగించాలి

**కడప సెప్టెంబర్ 20(ఆంధ్ర పత్రిక)** : కార్పొరేషన్ వారి స్వాధీనంలో ఉన్న సైన్స్ మ్యూజియం భవనాన్ని విద్యా శాఖకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్, సెక్రెటరీ జనరల్ షేక్ మొహమ్మద్ ఇర్షాద్ లు డిమాండ్ చేశారు.

సైన్స్ మ్యూజియం భవనాన్ని విద్యా శాఖకు అప్పగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలనాధికారి కె.విజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్, షేక్ మొహమ్మద్ ఇర్షాద్ లు మాట్లాడుతూ కడప నగరంలోని చెన్నూరు బస్టాండ్ వద్ద విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వనరుల కేంద్రం మరియు సైన్స్ మ్యూజియంలు నిర్మించి కొనసాగించేవారన్నారు. వీటిలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు ఇవ్వడంతో పాటు, విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిట్ల ప్రదర్శనకు వినియోగించే వారని పేర్కొన్నారు. అయితే గత కొంతకాలంగా నిధుల కొరత కారణంగా సైన్స్ ప్రదర్శనలు నిలిచిపోయాయని తెలిపారు. ఈ భవనాలను కడప కార్పొరేషన్ అధికారులు స్వాధీన పరుచుకొని అందులో ఆధార్ సెంటర్ ను నిర్వహిస్తున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు భవనాన్ని స్వాధీనపరచుకోవడం వల్ల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయుల శిక్షణల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీంతోపాటు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వహించే సైన్స్ ఎగ్జిబిట్ల ప్రదర్శనలు పూర్తిగా ఆగిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సైన్స్ ప్రదర్శనలను తిరిగి ప్రారంభించేందుకు సమగ్ర శిక్ష పథకం నుండి 12 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులను వినియోగిస్తూ సైన్స్ మ్యూజియం ను తిరిగి ప్రారంభించాలంటే ఆ భవనాల్లో కొనసాగుతున్న ఆధార్ సెంటర్లను ఖాళీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై జోక్యం చేసుకొని విద్యా వనరుల కేంద్రం మరియు సైన్స్ మ్యూజియం భవనాలను విద్యాశాఖకు అప్పగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎమ్.డి ఇలియాస్ భాష, ఏపీటీఎఫ్ (257) జిల్లా అధ్యక్షులు టి. ఖాదర్ భాష, ఏపీటీఎఫ్ (1938) జిల్లా అధ్యక్షులు ఆర్.అబ్దుల్లా, యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహా రావు, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఆర్.హరి కొండయ్య, ఏపీటీఎఫ్(257) నాయకులు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**గోపవరం, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గోపవరం మండలం లోని సంగ సముద్ర గ్రామాల్లో ఈర్ల రోశయ్య పొలంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి గుడిశ కు నిప్పు పెట్టడంతో వెంటనే ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేసి మంటలను అదుపు చేయడం జరిగింది దీని వలన భూమిలో ఉన్న బోర్లు నాగర్లు యూరియా పాస్ పెట్టు ఆరు సంచులు కంచ కర్ర సామాన్లు వంటి పరికరాలు మొత్తం ఖాళీ బూడిద అయిపోయాయని సుమారు లక్ష రూపాయలు దాకా ఆస్తి నష్టం కలిగిందని తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు

# ఎమ్మెల్యేను కలిసిన ఎఫ్.ఆర్.టి జిల్లా కమిటీ సభ్యులు



బద్వేల్ సెప్టెంబరు 20 కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డిని శుక్రవారం జిల్లా ఎఫ్ ఆర్ టీ ఐ అధ్యక్షులు ఎం తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి వాటిని త్వరగా పరిష్కరించాలని జిల్లా కమిటీ సభ్యులు కోరారు. జిల్లాలో ఉన్న అధికారులు ఎఫ్ ఆర్ టి ఐ మిత్రులకు సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారం అందజేయాలని అందుకు అధికారులు సహకరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు పి వి ఐ రాజు, ,జిల్లా సెక్రటరీ కరీముల్లా, జిల్లా జాయింట్ సెక్రెటరీ ముత్తుకూరు బోవిల్ల వీరారెడ్డి, బద్వేలు రెవెన్యూ డివిజనల్ ఇంచార్జ్ కలువాయి రమణారెడ్డి ,టౌన్ లీగల్ సెల్ జి శ్రీనివాసరాజు, కమలాపురం ఇంచార్జ్ ఏ గోవర్ధన్ రెడ్డి ,మీడియా వింగ్ వెంకటసుబ్బయ్య ,యాక్టివ్ వింగ్ మోహన్ కుమార్, జిల్లా యాక్టివ్ వింగ్ బాలసుబ్బయ్య, పోరుమామిళ్ల ఎస్సీ సెల్ విజయకుమార్, పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలను మెరుగుపర్చడమే
# మా లక్ష్యం

- ఐదేళ్లలో దేశంలోనే ఏపీ మోడల్ అనేలా
- ప్రభుత్వ స్కూళ్లను తీర్చి దిద్దుతాం
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తాం
- అకనంబట్టు జడ్పీ హైస్కూల్లో మంత్రి నారా లోకేష్ ఆకస్మిక తనిఖీలు





**ఐరాల, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** పూతలపట్టు నియోజకవర్గం అకనంబట్టు జిల్లా పరిషత్ హైస్కూల్ ను రాష్ట్రవిధ్యా, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 8,9,10 తరగతి విద్యార్థుల క్లాస్ రూమ్ లను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడి లోటుపాట్లపై విద్యార్థులను ఆరా తీశారు. కొంత మంది విద్యార్థులు ఇంకా తమకు టెక్ట్స్ బుక్స్ అందలేదని చెప్పడంతో తక్షణమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠ్యాంశాలను ఏ లాంగ్వేజ్ లో భోదిస్తున్నారని మంత్రి అడగ్గా. తెలుగు, ఇంగ్లీషు రెండింటిలో చెబుతున్నారని విద్యార్థులు చెప్పారు. స్కూలులో బెంచీలు లేకపోవడంతో నేలపై కూర్చొని చదువుకోవాల్సి వస్తోందని.. విద్యార్థులు చెప్పగా, త్వరలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. టాయిలెట్స్ పరిశుభ్రతపై ఆరా తీయగా, గత మూడు నెలలుగా ఇదివరటికంటే మెరుగ్గా ఉన్నాయని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. నేను మీ అన్నలాంటి వాన్ని ఎలాంటి సమస్య ఉన్నా నాకు చెప్పండి అని మంత్రి విద్యార్థులను కోరారు. ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లను ఉత్తమంగా తీర్చిదిద్ది, దేశంలో ఏపీ మోడల్ అని చెప్పుకునేలా చేస్తామని అన్నారు. యూరప్ వంటి దేశాల్లో మాతృభాషను ప్రోత్సహిస్తున్నారని, మన రాష్ట్రంలో తెలుగు విద్యార్థులు ఇంగ్లీష్ లో చదువుకోవడానికి కొంత ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. అయితే ఉన్నత చదువులకు వెళ్లాక ఇంగ్లీష్ అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అన్ని ఆలోచించి ఈ విషయంపై సముచితమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు టీచర్లతో మంత్రి లోకేష్ సమావేశం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 70 శాతం మాత్రమే ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. పాఠశాలలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చాల్సి ఉందని టీచర్లు మంత్రికి చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లపై ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు పేర్కొన్నారు. నేను ఎవర్నీ తప్పుబట్టడానికి రాలేదు. పారదర్శకమైన విధానాలతో విద్యాప్రమాణాలను మెరుగు పర్చడమే మా లక్ష్యం. గతంలో ఉపాధ్యాయులకు టాయిలెట్స్ బాధ్యత అప్పగించి తీవ్రంగా అవమానించడం బాధాకరం. ఒక్కసారిగా ప్రభుత్వ స్కూళ్లను మార్చడం సాధ్యమయ్యేది కాదు. మౌలికసదుపాయాలను కల్పించి క్రమేణా విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తాం. వెనుకబడిన విద్యార్థులపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రభుత్వ స్కూళ్లను ఉత్తమంగా తీర్చిదిద్దుదామని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత టీచర్లపై ఉందని లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 55% విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్నారని, ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నది 45% మంది మాత్రమే అని చెప్పారు. గతంలో ప్రభుత్వం అందజేసిన ట్యాబ్ లలో విద్యార్థులు అనవసరమైన కంటెంట్ చూస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయంలో టీచర్లు దేగకన్ను వేసి ఉంచాలని సూచించారు. ఇకపై ట్యాబ్స్ కు బదులుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే కంప్యూటర్ ల్యాబ్స్ అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. హైస్కూల్లోని కొన్ని తరగతి గదులు పెచ్చులూడుతున్నాయని టీచర్లు చెప్పగా, మరమ్మతులు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్కూళ్లలో వాతావరణం తెలుసుకోవడానికే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నానని.. విద్యాశాఖ మంత్రిగా నేర్చుకోవడానికే మీ ముందుకు వచ్చానని చెప్పారు. గతంలో తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఏ నిర్ణయమైనా వెనువెంటనే తీసుకునేవాడినని. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో కూడుకున్నందున విద్యాశాఖలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. తరగతి గదుల పరిశీలన అనంతరం విద్యార్థులు, టీచర్లతో లోకేష్ ఫోటోలు దిగారు.

## విమానోత్సవము వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన
# పార్వతీపుత్రుడు



**ఐరాల, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** పగలు స్వామివారికి వైభవంగా అభిషేకం. ప్రత్యేక ఉత్సవములు లో భాగంగా శుక్రవారం ఉదయం విమానోత్సవము వాహన ఉభయ దారులు కీర్తిశేషులు కే రామకృష్ణ పిలై వారి కుమారుడు, కీర్తిశేషులు కె ఆర్ గణపతి మరియు కుటుంబ సభ్యులు ఐరాల, మరియు దేవస్థానం వారిచే అందరూ కలిసి స్వామివారికి వివిధ రకాల సుగంధపు పుష్పాలు, పండ్లు, పూజకు సంబంధించిన వంటి సామగ్రి వాటన్నిటినీ ఆలయానికి తీసుకురాగా వాటితో మూలవిరాట్ కి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అనంతరం స్వామివారిని అలంకరించి భక్తులకు స్వామివారి దర్శనం భాగ్యం కల్పించారు, రాత్రి ఉదయ దారులు స్వామివారికి వరస తీసుకురాగా వాటితో ఉత్సవమూర్తులకు కళ్యాణ వేదిక వద్ద అంగరంగ వైభవంగా అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు దర్శనం ఇచ్చారు అనంతరం విమానోత్సవము వాహనంపై మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చిన విఘ్ననాధుడు, పలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి హారతులు పడుతూ వారి మొ క్కులను తీర్చుకున్నారు.









విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్, వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, వైస్ ఛాన్సలర్ డా.ఎస్.వి.కోట రెడ్డి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో అట్టహాసంగా
# ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్- 2024

- కాన్క్లేవ్‌కు హాజరైన 200 మందికి పైగా పర్యాటక ప్రతినిధులు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- వియత్నాం తరపున ముఖ్య అతిథిగా హాజరైన హెచ్. ఈ. ఎంగ్యూయేన్ థాన్హ్వయ్
- ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య పర్యాటక మరియు కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు
- రెండు దేశాల మధ్య పర్యాటక అవకాశాలపై దృష్టి సారించిన ప్రతినిధులు
- రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదన
- రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సహకరించాలని కోరిన మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేకతలను తెలుపుతూ వీడియో ప్రదర్శన.. ఆహుతులను ఆకట్టుకున్న వీడియో



**విజయవాడ, సెప్టెంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య పర్యాటక మరియు కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. శుక్రవారం విజయవాడలోని నోవాటెల్ హెూటల్ "ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్- 2024" జరిగింది.. కాన్క్లేవ్ కు 200 మందికి పైగా పర్యాటక ప్రతినిధులు హాజరయ్యారు..ఐరా ఓవర్సీస్ స్టడీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, వియత్నాం తరపున ముఖ్య అతిథిగా హెచ్. ఈ. ఎంగ్యూయేన్ థాన్హ్వయ్ హాజరయ్యారు..స్థానిక పర్యాటకంపై ఆసక్తి కనబరిచిన వియత్నాం ప్రతినిధులకు స్వయంగా మంత్రి దుర్గేష్ ఆహ్వానం పలికారు. బౌద్ధరామాలు, స్మారకాలపై వియత్నాం ఆసక్తిని కనబర్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని మంత్రి దుర్గేష్ ప్రతిపాదించారు.. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పర్యాటక అభివృద్ధి గల అవకాశాలను మంత్రి వివరించారు. కాన్ క్లేవ్ లో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేకతలను తెలుపుతూ ప్రదర్శించిన వీడియో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విజయవాడ లో టూరిజం కాన్ క్లేవ్ జరగడం సంతోషంగా ఉందన్నారు. సంస్కృతి, చరిత్ర, ప్రకృతి అందాలు, సజీవ నదులు, విశాల సముద్ర తీరంతో అలరారుతున్న ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలతో పాటు పదుల సంఖ్యలో బౌద్ధ రామాలు, చారిత్రక ప్రదేశాలు, పుణ్య క్షేత్రాలు, విహార స్థలాలున్నాయని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వియత్నాం ప్రతినిధులకు వివరించారు.. అత్యధిక పర్యాటకులు సందర్శించే ప్రాంతంగా భారత దేశంలో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము బౌద్ధ వారసత్వాన్ని కలిగి ఉన్న నేపథ్యాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. ధాన్యకటకం (అమరావతి), భట్టిప్రోలులోని మహాస్థూపాలు, గుంటుపల్లిలోని రాతి గుహలు వంటి స్మారక ఆధారాలను ఆంధ్రప్రదేశ్ కలిగి ఉందని గుర్తు చేశారు. మహాయాన బౌద్ధమతానికి జన్మస్థలంగా, 40కి పైగా ముఖ్యమైన స్మారక చిహ్నాలకు ఆంధ్ర ప్రదేశ్ నిలయంగా ఉందన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని మంత్రి దుర్గేష్ ప్రతిపాదిస్తూ శ్రీకాకుళం - విశాఖపట్నం మధ్యన కళింగపట్నం, ముఖలింగం, శాలిహుండం, రామతీర్థం, తొట్లకొండ, పావురాలకొండ, బావికొండ, బొజ్జన కొండ, శంకరం, ఆదుర్రు, కొత్తూరు అదేవిధంగా అమరావతి-నాగార్జునకొండ మధ్యలో గుడివాడ, అమరావతి, జగ్గయ్యపేట, అల్లూరు నాగార్జునకొండ, అనుపు, చాదవరం, ఘంటసాల, ఉండవల్లి, భట్టిప్రోలు, గుంటుపల్లి తదితర బౌద్ధ రామాల గురించి ప్రస్తావించారు.. ఆంధ్ర ప్రదేశ్ బౌద్ధ వారసత్వాన్ని చాటిచెప్పే లుంబినీ ఉత్సవాన్ని ప్రస్తావిస్తూ.. మూడు రోజుల పాటు నాగార్జున సాగర్ లో ఉత్సవం అంగరంగ వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ ఉత్సవం అనేక మంది పర్యాటకులను, యాత్రికులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు..భారతదేశం మరియు వియత్నాం మధ్య చారిత్రక బంధం బలోపేతం చేస్తున్నందుకు పర్యాటక శాఖ మంత్రిగా సంతోషంగా ఉందని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.. ఆతిథ్యం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ-పర్యాటక రంగాలలో జాయింట్ వెంచర్‌లను ప్రోత్సహించాలని మంత్రి దుర్గేష్ కోరారు. రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. రాష్ట్ర సుస్థిర పర్యాటక అభివృద్ధికి ఫలవంతమైన చర్చలు జరగాలని ఆశించారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రత్యేకించి అమరావతి రాజధాని అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా డైనమిక్ లీడర్ షిప్ ఉందని, ఇప్పుడిప్పుడే అనుభవం కలిగిన నాయకుడి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు..ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయకత్వంలో హైదరాబాద్, సైబరాబాద్‌లు అభివృద్ధి చెందిన విషయం మంత్రి గుర్తు చేశారు..రాష్ట్రంలో అమరావతి చెంతన కృష్ణా నది ఉందని ఈ నేపథ్యంలో రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇరు ప్రాంతాల మధ్య సమన్వయము కోసం భాషా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన బౌద్ధ గమ్యస్థానాలకు కనెక్ట్ చేయాల్సిన అంశాన్ని వివరిస్తూ ఉత్తరప్రదేశ్ లో శ్రీవస్తి, ఖుషీనగర్, సారనాథ్, బీహార్‌లో బుద్ధ గయా, రాజ్‌గిర్, వైశాలి ప్రాంతాలను గురించి మంత్రి వివరించారు. అదేవిధంగా 2023లో భారత్ నుండి వియత్నాం కు 3,92,000 మంది, 2022లో వియత్నాం నుండి 37,232 మంది పర్యాటకులు భారతదేశాన్ని సందర్శించారని గుర్తుచేశారు.. ఇది ఇరు దేశాల మధ్య ప్రయాణాలపై పెరుగుతున్న ఆసక్తిని వెల్లడిస్తుందని తెలిపారు.. వియత్నాం ప్రతినిధి మాట్లాడుతూ హెచ్. ఈ. ఎంగ్యూయెన్ థాన్హ్వయ్ మాట్లాడుతూ తొలిసారి ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యటిస్తున్నామన్నారు. భారత్- వియత్నాం, ఆంధ్ర ప్రదేశ్- వియత్నాం మధ్య సంబంధాలు బలోపేతం అవ్వాలని ఆశిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాగా సహకరించిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో పర్యాటక ప్రాంతాలు తమను ఆకట్టుకున్నాయన్నారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదును విజినరీ లీడర్ అని కొనియాడారు..ఇప్పటికే భారత్‌లో తమ దేశ ప్రధాని పర్యటించి బలమైన సంబంధాలకు బాటలు వేశారని వెల్లడించారు..ఈ సందర్భంగా వియత్నాం దేశంలో పర్యాటక అభివృద్ధిని వివరిస్తూ వీడియో ప్రదర్శించారు.ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర్ రావు, టూరిజం అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ మోహన్ లు మాట్లాడుతూ రాష్టంలో పర్యాటక అభివృద్ధికి గల అవకాశాలను వెల్లడించారు.. కాన్ క్లేవ్‌లో భాగంగా రెండు దేశాల మధ్య పర్యాటక అవకాశాలు మెరుగయ్యేలా దృష్టి సారిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. తమను ఎందుకు పెట్టుబడిదారుగా ఎంపిక చేసుకోవాలో కారణాలను,సాధించిన విజయాలను వివరించారు.కార్యక్రమం చివర్లో లక్కీ డ్రా తీసి కొన్ని టూరిజం సంస్థలకు మంత్రి దుర్గేష్, వియత్నాం ప్రతినిధి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అదే విధంగా వియత్నాం ప్రతినిధికి మంత్రి జ్ఞాపికను అందజేశారు.కాన్ క్లేవ్ లో ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర్ రావు, టూరిజం అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ మోహన్, ఐరా ఓవర్సీస్ స్టడీస్ వ్యవస్థాపకురాలు, సీఈఓ దీప, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సింగ్‌నగర్‌లోని పాఠశాల వరద నీటిలో మునగడం వలన పుస్తకాలు తడవడంతో సహాయకుడు పుస్తకాలను ఎండబెట్టిన దృశ్యం



శుక్రవారం విజయవాడలోని రామవరప్పాడు వైపు ఇన్నర్ రింగ్ రోడ్డుపై ఉన్న మరో కాలువలోకి వరద నీరు చేరుతున్న దృశ్యం



శుక్రవారం విజయవాడలోని రామవరప్పాడు వైపు ఇన్నర్ రింగ్ రోడ్డులో కాలువలను శుభ్రం చేస్తున్న విఎంసి కార్మికులు

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com